RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 207 వెల - రూ 5:00
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

బుధవారం 30, నవంబర్ 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

టీఆర్ఎస్ పార్టీలో ఉన్నది గూండాలు...రౌడీలే

- ధ్వంసం అయిన కారులో ప్రగతిభవన్‌కు వెళ్లేందుకు షర్మిల యత్నం
- అడ్డుకుని అరెస్ట్ చేసి ఎస్సీర్ నగర్‌కు తలరించిన పోలీసులు
- విజయమ్మను ఇంటి వద్దే అడ్డుకున్న పోలీసులు
- ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించిన షర్మిల

హైదరాబాద్,నవంబర్29(ప్రజామంటలు): టీఆర్ఎస్ పార్టీలో ఉన్నది గూండాలు...రౌడీలే అని

మిగతా... 2లో

గుజరాత్ ఎన్నికల్లో... ఆప్ దూకుడు

మీరంతా భారతరత్నకు అర్హులే

వజ్రాల వ్యాపారులకు కేజ్రీవాల్ వల

అహ్మదాబాద్,నవంబర్29(ప్రజామంటలు): డిసెంబర్ మొదటి వారంలో జరగనున్న గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలోని ప్రధాన పార్టీ నేతలు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజీవ్రాల్ గుజరాత్ వ్యాపారులను ఆకర్షించంలా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతగానో సహకరిస్తున్న వారికి, వారి కృషికి భారతరత్నను ప్రదానం చేయాలని అన్నారు. గుజ రాత్‌లో మొదటి దశలో ఎన్నికలకు వెళ్లడానికి కేవలం రెండు రోజులే ఉన్నప్పుడు, సంప్రదాయ బీజేపీ కంచు కోటను ఛేదించడానికి కేజీవ్రాల్ ప్రయత్నం ముమ్మరం చేస్తూ వ్యాపారులను

మిగతా... 2లో

బైంసాని దత్తత తీసుకుని... అభివృద్ధి చేస్తా...

- అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తేస్తాం
- బైంసా పేరు మైసాగా మార్చేస్తాం
- ఎన్నికలు ఎప్పుడు జరిగిన బిజెపిదే అధికారం
- ప్రజాసంగ్రామ యాత్ర సభలో బండి సంజయ్

నిర్మల్,నవంబర్29(ప్రజామంటలు): తాము అధికారంలోకి రాగానే బైంసా పేరును మైసాగా మారుస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే బైంసాను దత్తత తీసుకుని అన్ని విధాలుగా అభి వృద్ధి పరుస్తామన్నారు. బైంసాకు భరోసా ఇవ్వ డానికే ఈ యాత్ర చేపట్టామని స్పష్టం చేశారు. సంగ్రామయాత్రలో భాగంగా బైంసాలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఈ రాష్ట్రంలో కాషాయం జెండారెపరెపలాడాలని బండి సంజయ్ అన్నారు. తాము అధికారంలోకి రాగానే బైంసాలోని బీజేపీ కార్యకర్తలపై నమోదైన అక్రమ కేసులు, పీడీ యాక్ట్ లను ఎత్తివేస్తామని హామీ ఇచ్చారు. కేసీ ఆర్‌కు మూడిందని బండి సంజయ్ వ్యాఖ్యా నించారు. దేశాన్ని అప్పుల పాలు జేసిండని, అధోగతి పాలు చేసిండని, ఒకవైపు దేశం అభి వృద్ధి చెందుతుంటే.. తెలంగాణ మాత్రం అధోగతి పాలైతుందని బండి సంజయ్ ఆరోపించారు. రూ.5 లక్షల కోట్లు ఎక్కడ పెట్టారో కేసీఆర్ సమాధానం చెప్పాలని

మిగతా... 2లో

మధ్యప్రదేశ్‌లో కొనసాగుతున్న రాహుల్ యాత్ర

సన్వేర్ పట్టణం నుండి ఉజ్జయినికి బయలుదేరిన రాహుల్

భోపాల్,నవంబర్29(ప్రజామంటలు): కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర మధ్యప్రదేశ్‌లో కొనసాగుతోంది. మధ్యప్రదేశ్ లో ఏడో రోజుకు చేరిన ఈ యాత్రను మంగళవారం ఇండోర్ జిల్లాలోని సాన్వేర్ పట్టణం నుండి ప్రారంభించారు. సన్వేర్ పట్టణం నుండి ఉజ్జయినికి బయలుదేరిన ఈ యాత్రలో మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ సింగ్, మాజీ పార్లమెంటేరియన్ ప్రేమ్ చంద్ గుడ్డు, మాజీ మంత్రి కమలేశ్వర్ పటేల్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఉదయం 6 గంటలకు రాహుల్ పాదయాత్ర ప్రారంభించారు. పార్టీ మహిళా ప్రతినిధులు నూరీ ఖాన్, అర్చన జైస్వాల్ తది తరులు పాదయాత్రలో రాహుల్ గాంధీ వెంట నడిచారు. పలు చోట్ల ప్రజలనుద్దేశించి మాట్లాడిన

మిగతా... 2లో

జనవరి 18 నుంచి రెండో విడుత

కంటివెలుగు

రెండో విడుత కంటివెలుగులో కోటిన్నర మందికి పరీక్షలు

- ప్రజా సంక్షేమం లక్ష్యంగా కెసిఆర్ నిర్ణయాలు
- 200 కోట్లు విడుదల చేస్తున్నట్లు మంత్రి హరీష్ రావు ప్రకటన
- జనవరి 18 నుంచి రెండో విడుత కార్యక్రమంపై అధికారులతో సమీక్ష

హైదరాబాద్,నవంబర్29 (ప్రజా మంటలు): సీఎం కేసీఆర్ ఏ కార్యక్రమం చేసినా.. ప్రజల కోసం ఆలోచించి వారికి ఉపయోగపడేలా చేస్తారని మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ సారి కోటిన్నర మందికి పరీక్షలు చేసి, 55లక్షల మందికి అద్దాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇందులో 30లక్షల మందికి రీడింగ్ గ్లాసెస్, 25లక్షల మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అందరు కలిసి ప్రజ లను భాగస్వాములను చేసి విజయ వంతం చేయాలన్నారు. సీఎం కేసీఆర్ ఒకటి రెండుసార్లు ఆలోచించి కార్యక్రమాలు చేపడుతారని, ప్రజల కోణంలోనే ఆలోచి స్తారన్నారు. రెండో విడత కంటి వెలుగు పథకం పై వైద్యాధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. జనవరి 18న రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు ప్రారంభం కానుందని ఆయన చెప్పారు. దీనికి సంబంధించి రూ.200 కోట్ల మంజూరికి జీవో

మిగతా... 2లో



వివేకా హత్యకేసు తెలంగాణకు బదిలీ

- కూతురు సునీత అభ్యర్థన మేరకు సుప్రీం ఆదేశాలు
- మూడున్నరేళ్లు దాటినా కొలిక్కిరాని కేసు దర్యాప్తు

న్యూఢిల్లీ,నవంబర్29(ప్రజామంటలు): హత్యకు గురైన వైఎస్ వివేకానంద రెడ్డి కేసు ఇంకా ఓ కొలిక్కి రావడంలేదు. సిబిఐ దర్యాప్తునకు దొరకనంతగా ఆయన హత్యకు పథకం రచించారని అర్థం అవుతోంది. ఇప్పటికీ సరైన ఆధారం సిబిఐ సేకరించలేదు. ఈ కేసుసుప్రీంలో విచారణలో ఉండడంతో అందరిచూపు అటువైపే ఉంది.మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణను తెలంగాణకు బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. జస్టిస్ ఎంఆర్.షా, జస్టిస్ నాగరత్నంలతో కూడిన సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. సాక్షులను నిందితులు బెదిరిస్తున్నందున తన తండ్రి హత్య కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరుతూ వివేకా కుమార్తె సునీత సుప్రీంకోర్టులో పిటిషన్

మిగతా... 2లో

ఫిబ్రవరి 1 నుంచి 4 వరకు మేడారం మినీ జాతర

ములుగు,నవంబర్29(ప్రజామంటలు): మేడారం భక్తులు మొక్కులు సమర్పించు కునేందుకు మినీ జాతర తేదీలను మేడారం సమ్మక్క సారలమ్మ జాతర పూజా రుల సంఘం ప్రకటించింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 4 వరకు మినీ జాతర నిర్వహిస్తు న్నట్లు పూజారులు తెలిపారు. ఫిబ్రవరి 1న మండమెలిగే పండగ నిర్వహిస్తామని ప్రకటించారు. 2వ తేదీన సారలమ్మ అమ్మవారి గ్దదె..మూడో తేదీన సమ్మక్క గ్దదె శుద్ధి చేసి.. సమ్మక్క –సారలమ్మలకు అనుమతిస్తామని చెప్పారు. మినీ మేడారం జాతరలో అమ్మవార్లను గద్దెలపైకి తీసుక రారు. గద్దెల వద్ద పూజారులు ప్రత్యేక పూజలు చేస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయనున్నారు. కాగా ప్రతి రెండేళ్లకోసారి మేడారం మహాజాతర జరుగుతుంది.

గుజరాత్ ఎన్నికల్లో ముగిసిన తొలి విడత ప్రచారం

హోరాహోరీగా ప్రచారం చేసిన పార్టీలు

డిసెంబర్1న తొలిదశ ఎన్నికకు ఏర్పాట్లు

గాంధీనగర్,నవంబర్29(ప్రజామంటలు): గుజ రాత్ అసెంబ్లీ తొలి విడత ఎన్నికల ప్రచారానికి మంగళవారం సాయంత్రం తెరపడింది. డిసెంబర్ 1న తొలి విడత పోలింగ్ జరుగనుంది. గెలుపే లక్ష్యంగా బీజేపీ , కాంగ్రెస్ ప్రచారం సాగించగా, ఆమ్ ఆద్మీ పార్టీ సైతం పక్కా వ్యూహరచనతో ప్రచారం సాగించింది. ఇతర పార్టీలు కూడా ఈసారి గతంలో కంటే ఎక్కువ మంది అభ్యర్థులను బరిలోకి దింపి తమ ఉనికిని చాటుకోవాలని అనుకుంటున్నాయి. గుజరాత్‌లో 27 ఏళ్లుగా పాలన సాగిస్తున్న భారతీయ జనతా పార్టీ తిరిగి అధికారం నిలుపుకొనేందుకు హోరాహోరీ ప్రచారం సాగించింది. సుదీర్ఘ కాలం పాలించిన బీజేపీతో జనం విసిగిపోయారని, ప్రభుత్వ వ్యతిరేక ఓటు తమకు కలిసివచ్చి ఈసారి అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ పార్టీ ఆశాభావంతో

మిగతా... 2లో

కెసిఆర్ అవినీతి సొమ్మును కక్కిస్తాం

- తెలంగాణలో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు పోరాటం
- ఎన్నికలు ఎప్పుడు జరిగినా బిజెపిదే అధికారం
- తెలంగాణలో శాంతిభద్రతలు క్షీణించాయన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్29(ప్రజామంటలు): తెలంగాణలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ, పరిరక్షణ కోసం, కుటుంబ పాలనకు వ్యతి రేకంగా, ఈ నియంతృత్వ పాలనకు వ్యతి రేకంగా పోరాటం చేస్తామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అవసరమైతే జైలుకు వెళ్లడానికైనా తాము సిద్ధమేనని స్పష్టం చేశారు. బీజేపీ నాయకులకు మీ జైళ్లు సరిపోవని ఎద్దేవా చేశారు. మాట తప్పం.. మడమ తిప్పం అని సవాల్ చేశారు. ఆడబిడ్డ అని చూడకుండా పోలీసులు షర్మిలను కూడా అడ్డుకున్నారన్నారు. పోలీసుల ముందు టీఆర్ఎస్ నాయకులు

మిగతా... 2లో

దీక్షాదివస్‌కు 13 ఏళ్లు

- తెలంగాణ ఉద్యమంలో కీలక సన్నివేశం
- కెసిఆర్ దీక్షను గుర్తు చేసుకుంటూ కెటిఆర్, కవితల ట్వీట్

హైదరాబాద్,నవంబర్29(ప్రజామంటలు): చరిత్రను మలుపు తిప్పిన నవంబర్ 29తేదీ చరిత్రలో చిరస్మరణీయ మైన రోజుగా నిలిచిపోతుందని మంత్రి కెటిఆర్ అన్నారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని కీలక మలుపు తిప్పిన కేసీఆర్

మిగతా... 2లో



ప్రజల కోసం పనిచేయండి

- తనను చంపుతానంటూ కవిత బెదిరించారు
- చర్య తీసుకోవాలంటూ హైకోర్టులో అర్వింద్ పిటిషన్
- రాజకీయాల్లో పరస్పర దూషణలు సహజమే
- ఎంపి అర్వింద్ పిటిషన్పై హైకోర్టు వ్యాఖ్య

హైదరాబాద్,నవంబర్29(ప్రజామంటలు): ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై ఎంపీ ధర్మపురి అర్వింద్ హైకోర్టును ఆశ్రయించారు. తనను చంపు తానని మీడియా సాక్షిగా బెదిరించిన కవితపై చర్యలు తీసుకోవాలని పిటిషన్ దాఖలు చేశారు. తనను బెదిరించడంతో

మిగతా... 2లో

గుజరాత్ ఎన్నికల్లో...

ఆప్ దూకుడు

(మొదటి పేజీ తరువాయి)

ఆకట్టుకుంటున్నారు. నిజానికి వారి సేవలు భారత రత్నకు అర్హమన్నారు. కేజీవ్రాల్ డైమండ్ కటింగ్, పాలిషింగ్ యూనిట్‌ను సందర్శించి వారి సమస్యలను అర్థం చేసుకోవడానికి వ్యాపారులు,కార్మికులతో సంభాషించారు. వారిని ఉద్దేశించి కేజీవ్రాల్ మాట్లాడుతూ 'ఈ రోజు ఇక్కడ పెద్ద సంఖ్యలో వజ్రాల వ్యాపారులు, కార్మికులు ఉన్నారు. మీరు దేశానికే కాదు యావత్ ప్రపంచానికే గర్వకారణమని మీ అందరికీ నేను చెప్పాలనుకుంటు న్నాను. ప్రపంచంలోని వజ్రాల్లో మూడింట ఒక వంతు ఉత్పత్తి ఇక్కడే అవుతున్నాయి. సూరత్ నుంచి ఎగుమతి అయ్యే ఈ వజ్రాలను మీరే తయారు చేస్తారు.. కానీ నా దృష్టిలో మీరంతా వజ్రాలేనని అన్నారు. వజ్రాల వ్యాపారులు పని చేయడంలో ప్రభుత్వం నుంచి ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి తాను విన్నానని ఆయన అన్నారు. ఇది సమస్య కాకూడదు. ఎందు కంటే నా ప్రకారం, సూరత్‌లోని వజ్రాల వ్యాపారులు, నగల వ్యాపారులను భారతరత్నతో సత్కరించాలి. మీరు దేశ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతున్నారు. దేశం కోసం ఇంత గొప్ప పని చేస్తున్నారు అని ఆప్ నాయకుడు తన ప్రసంగంలో పేర్కొన్నాడు. ప్రతి చోటా.. వ్యాపారవేత్తలను బెదిరించడం, అవమానిం చడం, దుర్భాషలడి బలవంతపు వసూళ్లు జరుగుతు న్నాయని ఆయన తెలిపారు. గుజరాత్‌లో ఆప్ అధికారంలోకి వస్తే.. గుజరాత్ ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా వ్యాపారవేత్తలు ఖాళీ స్థలా లను అతి తక్కువ ధరలోనే పొందగలుగుతారు. తద్వారా వారు అధిక అదె చెల్లించాల్సిన అవసరం లేదు' అని కేజీవ్రాల్ హామీ ఇచ్చారు. వ్యాపారులు వారి అవసరాలకు అనుగుణంగా రుణం పొందేలా ఆప్ ప్రభుత్వం హామీ ఇస్తుందని, వ్యాపారులను మోసం చేసే కేసులకు చెక్ పెట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకువస్తామని ఢిల్లీ సీఎం కేజీవ్రాల్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం వస్తు సేవల పన్ను (జీఎస్టీ)ను చాలా క్లిష్ట తరం చేసిందని, ప్రజలు వ్యాపారం చేయడం కష్టంగా మారిందని సీఎం కేజీవ్రాల్ పేర్కొన్నారు. కాగా, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలలో డిసెంబర్ 1,5 తేదీలలో రెండు దశలుగా జరగనున్నాయి. ఎన్నికల ఫలితాలు డిసెంబర్ 8న వెలువడుతాయి.

ప్రజల కోసం

పని చేయండి

(మొదటి పేజీ తరువాయి)

పాటు తన కుటుంబసభ్యులను అవమానించిన ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై వేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ పూర్యయ్యింది. ఎమ్మెల్సీ కవిత మాట్లాడిన తీరుపై ఆయన హైకోర్టులో పిటిషన్ వేశారు. రాజకీయ నాయకులు ఒకరి మీద ఒకరు మాట్లాడుకోవడం తరచూ జరిగేదేనని హైకోర్టు పేర్కొంది. ప్రజా ప్రతినిధులు ప్రజల కోసం పని చేయాలని సూచించింది. బయట జరిగే రాజకీయ పరిణామాలను తాము మీడియా, పత్రికల్లో చూస్తున్నామని హైకోర్టు పేర్కొంది. ఎమ్మెల్సీపై కేసు నమోదు చేయాలని పిటిషన్ కౌన్సిల్ రచనా రెడ్డి కోరారు. కరీంనగర్ సర్కిల్‌లో అరవింద్ ని అటాక్ చేస్తామని బెదిరించారని రచన తెలిపారు. ఇప్పటికే బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి చర్యలు తీస్కున్నారని అడ్వొకేట్ జనరల్ పేర్కొన్నారు. మీడియా సాక్షిగా అర్వింద్ పై బెదిరింపులకు దిగారని రచన కోర్టుకు తెలిపారు. ధర్మపురి అరవింద్ అసభ్యకర స్టేట్మెంట్‌లు చేశారని ఏజీ పేర్కొన్నారు. పొలిటీషియన్ ఒకరిపై ఒకరు కామెంట్స్ చేసుకోవడం సహజమేనని హైకోర్టు పేర్కొంది. త్వరతగతిన దర్యాప్తు పూర్తి చేయాలని హైకోర్టు సూచించింది. ఇంకా నిందితులు ఎవరైనా ఉంటే వారిని సైతం చేర్చాలని తెలిపింది. వాదనలు పూర్తి కావడంతో విచారణ ముగిసింది.

మధ్యప్రదేశ్‌లో కొనసాగుతున్న

రాహుల్ యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ గాంధీ టీవీల్లో మోడీని పొగిడే కార్యక్రమాలే ఎక్కువయ్యాయని.. పేదల కష్టాలు టీవీల్లో కనిపించడంలేదని విమర్శించారు. ఎక్కడకు వెళ్లినా.. ఎటు చూసినా పేదల కష్టాలు చూస్తుంటే బాధ కలుగుతుందని రాహుల్ అన్నారు. పాదయాత్ర నినోరా గ్రామానికి చేరుకున్న అనంతరం రాహుల్ కాసేపు విరామం తీసుకున్నారు. మధ్యాహ్నం నినోరా సమీపం లోని ఉజ్జయిని మహాకాళేశ్వర స్వామి ఆలయాన్ని రాహుల్ గాంధీ సందర్శించనున్నారు. ఆలయానికి వెళ్లే ముందు నినోరా సమీపంలోని జైన మత ప్రదేశాన్ని సందర్శిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. సాయంత్రం ఉజ్జయినిలో జరిగే బహిరంగ సభలో రాహుల్ గాంధీ ప్రసంగించనున్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర మధ్యప్రదేశ్ రాష్ట్రంలో 380 కిలోమీటర్ల దూరం కొనసాగనుంది. నవంబర్ 23న మహారాష్ట్ర నుంచి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోకి ప్రవేశించిన విషయం తెలిసిందే. మధ్యప్రదేశ్‌లోని బుర్హాన్‌పూర్ జిల్లాలోకి ప్రవేశించిన రాహుల్ పాదయాత్ర రాష్ట్రంలో 12 రోజులపాటు కొనసాగనుంది. డిసెంబర్ 4న రాజస్థాన్‌లోకి ప్రవేశిస్తుంది.

వివేకా హత్యకేసు

తెలంగాణకు బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం.. ఈ కేసును తెలంగాణకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ సీబీఐ స్పెషల్ కోర్టు కేసును విచారిస్తుందని స్పష్టం చేసింది. 2019 మార్చి 15 న వివేకానందరెడ్డి హత్య జరిగింది. తొలుత గుండెపోటుతో చనిపోయారని వార్తలు వచ్చినా ఆ తర్వాత హత్యగా తేలింది. అయితే కేసు విచారణపై వివేకా కూతురు సునీత అనుమానం వ్యక్తం చేశారు. నిష్పక్షపాతంగా విచారణ జరిపేందుకు కేసు విచారణను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని సునీత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో కేసును జస్టిస్ ఎంఆర్ షా నేతృత్వంలోని ధర్మాసనం తెలంగాణకు బదిలీ చేస్తూ ఆదేశాలిచ్చింది. తన తండ్రి హత్య కేసును మరో రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై అక్టోబర్ 19న జస్టిస్ ఎంఆర్ షా ధర్మాసనం విచారణ ముగించింది. ఈ క్రమంలోనే మంగళవారం కడప సీబీఐ కోర్టు నుంచి హైదరాబాద్ సీబీఐ కోర్టుకు బదిలీ చేసింది. వివేకా కుమార్తె, భార్యకు కేసు విచారణపై అసంతృప్తి ఉన్నందున బదిలీకి ఆదేశాలిస్తున్నట్టు సుప్రీం తెలిపింది. ప్రాథమిక హక్కులను పరిగణలోకి తీసుకున్నామని సుప్రీంకోర్టు వెల్లడించింది. ఈ కేసులో సాక్ష్యాలను చెరిపేసిన ఆధారాలు ఉన్నాయని సుప్రీంకోర్టు తెలిపింది. ఇలాంటి పరిస్థితి రావడం దురదృష్టకరమంటూ సుప్రీం వ్యాఖ్యానించింది. ఇకపోతే చంద్రబాబు సిఎంగా ఉన్నప్పుడు పదేపదే విచారణకు డిమాండ్ చేసి నిగ్గు తేల్చాలన్న వైసిపి ..ఇప్పుడు అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు దాటినా ఎటూ తేల్చడంలేదు. సొంత బాబాయ్ మర్డర్ కేసు విషయంలో జగన్ ఎందుకనో పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇక్కడ మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే.. వివేకా కుమార్తె డాక్టర్ సునీత తన కుటుంబానికి ప్రాణ హాని ఉందని కడప జిల్లా ఎస్పీకి అర్జీ పెట్టుకోవడం సంచలనమైంది. తాజాగా కేసును ఇతర రాష్ట్రాలకు బదిలీ చేసే విషయం కూడా చర్చనీయాంశంగా మారింది. వివేకానందరెడ్డి హత్య కేసులో ప్రధాన సూత్ర ధారుల నుంచే తనకు ప్రాణహాని ఉందని ఆమె ఆందోళన వ్యక్తంచేశారు.

వరుసకు సోదరుడైన జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ డాక్టర్ సునీత ఆయనను ఆశ్రయించకుండా నేరుగా ఎస్పీకి లేఖ రాయడం చర్చనీయాంశంగా మారింది. తన తండ్రిని హత్య చేసిన వారిని శిక్షించాలని డాక్టర్ సునీత మూడేళ్లుగా పోరాటం చేస్తున్నారు. తన ఈ పోరాటంలో వైఎస్ కుటుంబీకులతో పాటు వైఎస్ షర్మిల కూడా తనకు అండగా ఉన్నారని ఆమె చెబుతున్నారు. భద్రత కోసం సిఎం జగన్‌ను అభ్యర్థించకపోవడం అనుమా నాలకు తావిస్తోంది. వివేకా హంతకులకు డాక్టర్ సునీత కూడా టార్గెట్‌గా ఉందా అన్న అనుమానాలు వస్తున్నాయి. డాక్టర్ సునీత తనను కలసి భద్రత కోరకపోయినప్పటికీ ఆమెకు రక్షణ కల్పించవలసిన బాధ్యత సిఎంగా జగన్ పైనే ఉంటుంది. ఆమెకు ఏమి జరిగినా ఆ పాపం జగన్ చేతులకు అంటుకుంటుంది. డాక్టర్ సునీత తాజా అర్జీ తర్వాత వివేకానంద రెడ్డి హంతకులకు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఆశిస్సులు ఉన్నాయా అన్నచర్చ కూడా ప్రజల్లో రావడం గమనించాలి. అయితే సిఎం జగన్ కూడా ఈ కేసు త్వరగా తేల్చాలన్న భావనలోనే ఉంటారు. సొంత బాబాయ్ కనుక ఎక్కువగా శ్రద్ద పెడితే రాజకీయంగా అదీ చెడ్డపేరు వస్తుందన్న భావనలో ఉండివుంటారు. సొంత సోదరి షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం కూడా జగన్‌కు తలనొప్పిగా మారిందన్న భావన ఉంది. అలాగే సొంత బాబాయి కుమార్తె డాక్టర్ సునీత ఎస్పీకి ఫిర్యాదు చేయడం, గతంలో ఢిల్లీలో కూడా మీడిఆముందు ఆవేదన చెందడం కూడా సిఎం జగన్‌కు చీకాకు కల్పించే విషయాలే. సిబిఐ దర్యాప్తు త్వరగా ముగించి హంతకులను తేల్చితే తప్ప వివేకానంద రెడ్డి హత్య కేసు మిస్టరీ వీడదు.

దీక్షాదివస్‌కు 13 ఏళ్లు

(మొదటి పేజీ తరువాయి)

దీక్ష 13 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఉద్యమ నాయకుడిగా ఆయన 'తెలంగాణ తెచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' నినాదంతో 2009 నవంబర్ 29న ఆమరణ దీక్షకు దిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నాటి రోజుల్ని మంత్రి కేటీఆర్ గుర్తు చేసుకున్నారు. 'మీ పోరాటం అనితర సాధ్యం. ఒక నవశకానికి నాంది పలికిన రోజు. ఒక బక్క పలుచని వీరుడు బందూకై తన జాతిని మేలు కొలిపిన రోజు. తెలంగాణ వైపు దేశం దృష్టి మరల్చే విధంగా తెగించిన రోజు. చరిత్రను మలుపు తిప్పిన రోజు నవంబర్ 29, 2009. తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన రోజు ఇది. దీక్షా దివస్ అని ట్వీట్ చేశారు. ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ 'తెలంగాణ తెచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' నినాదంతో 2009 నవంబర్ 29న ఆమరణ దీక్షకు దిగారు. ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షను ప్రజ్వలింపజేసి, తెలంగాణ రాష్ట్ర సాధనకు అంకురార్పణ చేసిన రోజును టీఆర్ఎస్ దీక్షా దివస్‌గా పాటిస్తున్నది. 2009 నవంబర్ 29న కరీంనగర్‌లోని ఉత్తర తెలంగాణభవన్ నుంచి దీక్షాస్థలి సిద్దిపేటకు కేసీఆర్ బయలుదేరగా, కరీంనగర్ మానేరు బ్రిడ్జి అలుగునూరు వద్ద పోలీసులు అరెస్టు చేశారు. అక్కడి నుంచి ఖమ్మం జైలుకు తర లించారు. ఆ తరువాత నిమ్స్ దవాఖానకు తరలించారు. అక్కడే కేసీఆర్ దీక్షను 11 రోజుల పాటు కొనసాగించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని డిసెంబర్ 9న యూపీఏ ప్రభుత్వం ప్రకటించిన తరువాతనే ఆయన దీక్షను విరమించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో భాగంగా 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అన్న నినాదంతో 2009, నవంబర్ 29న టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు నేటికి 13 సంవత్సరాలు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ... 'కోట్లాది ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు, 'తెలంగాణ వచ్చుడో..కేసీఆర్ సచ్చుడో' అంటూ ప్రాణాలను పణంగా పెట్టి, సమైక్య పాలకుల నిర్బంధాలను ఛేదించి, సిద్దిపేట కేంద్రంగా ఉద్యమ వీరుడు కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన చారిత్రక రోజు... నవంబర్ 29 దీక్ష దివాస్' అంటూ కవిత ట్వీట్ చేశారు.

టీఆర్ఎస్ పార్టీలో ఉన్నది గూండాలు...రౌడీలే..

(మొదటి పేజీ తరువాయి)

వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల కోసం పోరాడుతుంటే అడ్డుకుంటు న్నారని... ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అడ్డుకుం టారా అని ప్రశ్నించారు. తెలంగాణలో అసలు ప్రజా స్వామ్యం ఉందా అని నిలదీశారు. పోలీసుల అనుమతితోనే పాదయాత్ర చేస్తున్నప్పటికీ అడ్డుకుం టున్నారని విమర్శించారు. తమపై దాడులు చేసి.. వాహనాలను ధ్వంసం చేస్తున్నారన్నారు. అన్ని వాళ్లే చేసి.. తాము శాంతిభద్రతల సమస్య సృష్టిస్తున్నా మంటున్నారన్నారు. బీఆర్ఎస్ అంటే బందిపోట్ల రాష్ట్ర సమితి అని వ్యాఖ్యలు చేశారు. 'నా పాదయాత్రను ఆపేందుకే ప్రభుత్వం కుట్రలు' చేస్తోందని షర్మిల ఆరోపించారు. సోమవారం జరిగిన పరిణామాలకు నిరసనగా షర్మిల మంగళవారం ప్రగతిభవన్‌కు బయల్దేరారు. నర్సంపేటలో ధ్వంసం చేసిన కారులో స్వయంగా డ్రైవ్ చేసుకుని నిరసనకు వెళ్తుండగా పంజాగుట్ట వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. వాహనం దిగాలని పోలీసులు కోరినప్పటికీ ఆమె వినలేదు. దీంతో ధ్వంసమైన కారు డ్రైవింగ్ సీట్లో షర్మిల కూర్చొని ఉండగానే పోలీసుల క్రేన్‌ను తెప్పించి అక్కడి నుంచి ఎస్ఆర్ నగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీసుల వైఖరిపై వైఎస్సార్ తెలంగాణ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. దీంతో కాసేపు అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది. మరోవైపు వైతెపా కార్యకర్తల ఆందోళనతో రాజ్‌భవన్ రోడ్డులో ట్రాఫిక్ స్తంభిం చింది. షర్మిల ఇటీవల వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలో పాదయాత్ర కొనసాగించారు. ఈ క్రమంలో తెరాసకు చెందిన స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌పై ఆమె కొన్ని వ్యాఖ్యలు చేశారు. తమ ఎమ్మెల్యేను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ షర్మిల పాదయాత్రను తెరాస కార్యకర్తలు సోమవారం అడ్డుకునేందుకు యత్నించారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి తలెత్తే అవకాశం ఉందని.. పాదయాత్రను నిలిపివేయా లని షర్మిలను నర్సంపేట ఏసీపీ సంపత్‌రావు కోరగా ఆమె నిరాకరించారు. ఈ క్రమంలో శంకరాం తండా సమీపంలో నిలిపిన షర్మిల కాన్వాయ్ వాహనంపై కొందరు వ్యక్తులు పెట్రోలు పోసి నిప్పంటించారు. పక్కనే ఉన్న ఇన్నోవా వాహనం అద్దాలనూ పగల గొట్టారు. అనంతరం షర్మిలను హైదరాబాద్ తరలిం చారు. మరోవైపు ఎస్ఆర్ నగర్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లేందుకు విజయమ్మ యత్నించిడంతో లోటస్ పాండ్ నివాసంలో ఆమెను హౌస్ అరెస్ట్ చేశారు. దీంతో విజయమ్మ పోలీసులతో వాగ్వాదానాకి దిగారు. కుమార్తెను చూసేందుకు ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు బయల్దేరిన వైఎస్ విజయమ్మను పోలీసులు అడ్డు కున్నారు. పోలీస్ స్టేషన్‌కు రానీయకుండా ఇంటి వద్దే పోలీసులు అడ్డుకున్నారు. మరోవైపు.. షర్మిలపై పంజా గుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. రాజ్‌భవన్ రోడ్డులో కలకలం సృష్టించిన వైఎస్ షర్మిల కారును.. షర్మిలతో సహా పోలీసులు లిఫ్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని షర్మిలను విడుదల చేయాలని కార్యకర్తలు ఆందోళన చేశారు. దీంతో పోలీసులు వారిని కూడా అరెస్ట్ చేశారు. లోపలికి రాకుండా బారికేడ్లు అడ్డుపెట్టారు. ప్రజల కోసం పోరాడుతుంటే తనను బలవంతంగా పోలీసులు అరెస్టు చేశారని షర్మిల మండిపడ్డారు.

జనవరి 18 నుంచి రెండో విడుత

కంటివెలుగు

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చామని తెలిపారు. మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని 8 నెలల పాటు నిర్వహించామన్నారు. ఇప్పుడు రెండో విడత 5 నెలల పాటు చేస్తామన్నారు. మొత్తం 100 పని రోజుల్లో కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని హరీష్ రావు అన్నారు. మొదటి విడతలో కంటి వెలుగు కార్యక్రమం కోసం 827 బృందాలు పనిచేశాయని హరీష్ రావు తెలిపారు. ఈ ఏడాది ఈ సారి వంద పని దినాల్లో చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తొలిసారి 827 బృందాలు పని చేస్తే.. ఇప్పుడు ఆ సంఖ్యను 1500కు పెంచినట్లు చెప్పారు. బృందాలకు అవసరమైన ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తామని, రెగ్యులర్ సర్వీలకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్నారు. డీఎం హెచ్‌ఓలు బాగా పని చేయాలని, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాల న్నారు. జనవరి 5న కలెక్టర్లు, ప్రజాప్రతినిధు లతో వీడియో కాన్ఫరెన్స్ ఉంటుందన్నారు. ఎక్కడా ఇబ్బందులు రావొద్దని, సమస్య వస్తే రీప్లేస్ చేయాలని, బృందాలకు అవసరం అయ్యే ఏర్పాట్లు చేయాలన్నారు. మహిళా ఉద్యోగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, పూర్తి స్థాయిలో ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఆయా బృందాలకు రోజువారీ ఎలానింగ్ ఇవ్వాలని, పరీక్షలు చేయించుకోవడం మిస్సయిన వారి కోసం మళ్లీ ఏర్పాటు చేయాలన్నారు. జనవరి ఒకటి వరకు ఆటో రిఫ్రాక్టో మిషన్లు వస్తాయని, కార్యక్రమం ప్రారంభానికి ముందే రీడింగ్ గ్లాసెస్ అందుబాటులోకి వస్తాయన్నారు. పరీక్షలు చేసిన నెల రోజుల్లో ప్రిస్క్రిప్షన్ అద్దాలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.. ÷నైల్ ఇయర్ స్టూడెంట్స్‌కు సైతం శిక్షణ ఇచ్చి.. సేవలను వినియోగించుకుంటామన్నారు. స్టేట్ లెవల్ 10 క్వాలిటీ కంట్రోల్ బృందం, జిల్లాకో క్వాలిటీ కంట్రోల్ బృందాన్ని నియమించి.. కార్యక్రమం ప్రభావవంతంగా జరుగుతుందా? లేదా? పరిశీలించనున్నట్లు చెప్పారు. ఎల్ వీ ప్రసాద్, సరోజినీ దేవి కంటి ఆసుపత్రి సహకారంతో సిబ్బందికి రెసిడెన్షియల్ ట్రైనింగ్ ఇస్తామని, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాప్ ద్వారా ఎప్పటికప్పుడు అద్దాల డిమాండ్ తీర్చేలా ఆటోమేటిక్ ఆర్డర్ ఫెసిలిటి ఉంటుందన్నారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలా పూర్తి స్థాయి సహకారం ఉంటుం దన్నారు.



రెండో విడత కోసం 1500 టీమ్స్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. రాష్ట్రంలో వైద్యరంగంలో ఉన్న ఖాళీలను పూర్తి చేస్తున్నామని తెలిపారు. వైద్యులు, ఎక్విప్మెంట్‌లను కూడా పెంచుతున్నామని అన్నారు. 969 పోస్టుల మెరిట్ లిస్ట్ మరో రెండు రోజుల్లో రిలీజవుతోందని చెప్పారు. రెగ్యులర్ పబ్లిక్ హెల్త్ కార్యక్రమాలతో పాటు కంటి వెలుగు చేస్తామని హరీష్ రావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, కలెక్టర్ ఇన్వాల్వ్ అవుతారని ఆయన చెప్పారు. ఇక జనవరి 5న కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధి కారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు. అందరు కలిసి ఉత్సాహంగా పని చేసి కంటి వెలుగు-2ని విజయ వంతం చేద్దామని మంత్రి రీశ్‌రావు పిలుపునిచ్చారు. వచ్చే ఏడాది జనవరి 18 నుంచి రాష్ట్రవ్యాప్తంగా కంటి వెలుగు-2 కార్యక్రమం ప్రారంభంకానున్నది. ఈ సందర్భంగా కార్యక్రమంపై డీహెచ్‌ఓలు, డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు, క్వాలిటీ టీమ్స్,రోగ్రామ్ ఆఫీసర్లకు ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో నిర్వహిస్తున్న శిక్షణ కార్య క్రమాన్ని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి రీశ్‌రావు ప్రారం భించారు. సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకువచ్చారని, ఇంతకు ముందు 1.54కోట్ల మందికి పరీక్షలు చేసి, 50లక్షల మందికి కంటి అద్దాలు ఇచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ పరంగా అన్ని ఏర్పాట్లు చేస్తామని, అధికారులంతా పూర్తి బాధ్యతతో పని చేయాలన్నారు. కార్యక్రమానికి ప్రభుత్వం రూ.200కోట్లు కేటాయించిందన్నారు. గతేడాది ఎనిమిది నెల్లలో కార్యక్రమం నిర్వహించగా..

కంటి సమస్యలతో ఏ ఒక్కరూ రాష్ట్రంలో బాధ పడకూడదు అనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ లక్ష్యమ న్నారు. దాన్ని అమలు చేయడంలో మనందరిది ముఖ్య పాత్ర అని, లక్ష్యం నెరవేరేలా అందరం కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కంటి వెలుగు బాగా పని చేసేవారికి ప్రశంసలు ఉంటాయని, శాఖ పరమైన గుర్తింపు ఉంటుందన్న ఆయన.. విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

గొప్ప కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు అయ్యేలా అందరం కృషి చేద్దామన్నారు. కార్య క్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు.

భైంసాను దత్తత తీసుకుని

అభివృద్ధి చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. ఒక్క సంవత్సరం లోపల పది లక్షల ఉద్యోగాలిస్తనన్న నరేంద్ర మోడీ.. ఒక్క రోజులోనే 75వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలిచ్చారని చెప్పారు. కేసీఆర్ మాత్రం ఒక్కరికీ నిరుద్యోగ భృతి ఇవ్వలేదని ఆరోపించారు. ముథోల్‌లో ఎంతమందికి నిరుద్యోగ భృతి ఇచ్చినవ్, ఎంతమంది రైతులకు రుణమాఫీ చేసినవ్.. ఎందుకు అభివృద్ధి చేయడం లేదని నిలదీశారు. బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థులు తాము సమస్యలు పరిష్కారం చేయమని నిరసన చేస్తే.. ఈ రోజు వాళ్లపై ర్యాగింగ్ కేసులు పెడ్తామని, వాళ్ల సర్టిఫికెట్లు క్యాన్సిల్ చేస్తామంటున్నాడని బండి సంజయ్ ఆరోపించారు. వాళ్లు అడిగింది గొంతెమ్మ కోరికలేం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ నీ చుట్టపోడు కాబట్టే.. ఉద్యమం చేస్తున్న విద్యార్థులపై అక్రమ కేసులు పెడ్తున్నరని ఆరోపించారు. వారిపై కేసులు పెడితే తాము దేనికైనా తెగించి, కొట్లాడతామని స్పష్టం చేశారు. కనీసం ప్రాజెక్టులను మెయింటెన్స్ చేయలేని నిస్సహాయ పరిస్థితిలో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నడని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. అందుకే బీజేపీ సంగ్రామ యాత్ర చేపట్టిందన్న ఆయన.. బైంసా ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, మీకు అండగా బీజేపీ ఉంటుందని స్పష్టం చేశారు.

గుజరాత్ ఎన్నికల్లో ముగిసిన తొలి విడత ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

ఉంది. 2017 ఎన్నికల్లో ఖాతా కూడా తెరవని ఆమ్ ఆద్మీ పార్టీ ఇటీవల పంజాబ్‌లో సాధించిన ఘన విజయంతో గుజరాత్‌పై గట్టి ఆశలే పెట్టుకుంది. 90కి పైగా సీట్లు గెలిచి గుజరాత్‌లో అధికారంలోకి వస్తామని ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ తరఫున ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సహా పలువురు కేంద్ర మంత్రులు, సీఎంలు ఎన్నికల ప్రచారం సాగించగా, భారత్ జోడో యాత్రలో ఉన్నందున కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కొద్ది సమయం మాత్రమే ప్రచారానికి వెచ్చించారు. కాంగ్రెస్ జాతీయ అధ్య క్షుడు మల్లికార్జున ఖర్గే, అశోక్ గెహ్లాట్ తదితరులు ఎన్నికలు ప్రచారం సాగించారు. ఆప్ నుంచి ఆ పార్టీ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా తదితరులు ప్రచారం సాగించారు. ఆప్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలని ఓటర్లను కేజ్రీవాల్ కోరారు. డిసెంబర్ 1వ తేదీన జరిగే తొలి విడత పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేసినట్టు రాష్ట్ర ఎన్నికల అధికారి పి.భారతి తెలిపారు. 19 జిల్లాల్లో పోలింగ్ జరగనుందని, పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చామని, 50 శాతం పోలింగ్ బూత్‌లతో వెబ్‌కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేశా మని చెప్పారు. కేంద్ర పారామిలటరీ సిబ్బందితో భారీ భద్రతా ఏర్పాట్లు మధ్య ప్రశాంతంగా ఎన్నికలు జరిపేందుకు ఏర్పాట్లు జరిగినట్టు తెలిపారు. తొలి విడత పోలింగ్‌లో 2,39,76, 760 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోను న్నారని ఆమె చెప్పారు. కాగా, రెండు విడతల పోలింగ్‌లో భాగంగా చివరి విడత పోలింగ్ డిసెంబర్ 5న జరుగుతుంది. డిసెంబర్ 8న ఫలితాలు వెలువడతాయి.

కెసిఆర్ అవినీతి సొమ్మును కక్కిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పెట్రోల్ పోసి తగలబెట్టే పరిస్థితి ఉందని ఆరోపించారు. అసలు ఈ తెలంగాణలో శాంతి, భద్రతలున్నాయా.. ఈ పోలీసులు శాంతి, భద్రతల కోసం ఉన్నారా.. ప్రతిపక్షాలను అణిచివేయడం కోసం ఉన్నారా అని నిలదీశారు. ఇంతటి దుర్మార్గం ఎప్పుడూ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసీఆర్ తెలంగాణను ఎటు తీసుకపోతున్నారని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

ఈ తెలంగాణలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని, ఈ రోజు రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా, మద్యం తెలంగాణాగా మార్చేశారని ఆరోపించారు. ఈ మధ్య తాను మునుగోడులోని ఓ గ్రామానికి వెళ్లినపుడు.. అక్కడ ఎన్ని మద్యం షాపులున్నాయని అడిగితే.. 50మందికి ఒకటి చొప్పున, ముప్పై మందికి ఒకటి బెల్టు షాపులున్నాయని చెప్పారని కిషన్ రెడ్డి తెలిపారు. కేసీఆర్ సాధించిన ఘనత ఇది అని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు ప్రధాని మీద, గవర్నర్ మీద, ఉద్యమాల మీద గౌరవముండదని ఆరోపించారు. పోలీసులను టీఆర్ఎస్ ఏజెంట్లలాగా వాడుకుంటున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేస్తున్న పార్టీలను పోలీసులు అణచివేసే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు.

తెలంగాణలో కేసీఆర్ పతనం ప్రారంభమైందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో టీఆర్ఎస్ కు ఒక్కసీటు రాదని తేల్చి చెప్పారు. మోదీ వస్తే ఫామ్ హౌస్‌లో దాక్కునే కేసీఆర్.. ప్రధానిని గద్దె దించుతాడనడం హాస్యాస్పదమన్నారు. వెయ్యి మంది కేసీఆర్ లు, ఓవైసిలు వచ్చినా, వెయ్యి బీఆర్ఎస్ పార్టీలు పెట్టినా 3వ సారీ ప్రధాని మోదీనే అవుతారని చెప్పారు. బీజేపీ అధికారంలోకి రాగానే కేసీఆర్ కుటుంబం భరతం పట్టి, అక్రమాస్తులను పేదలకు పంచి పెడుతామని స్పష్టం చేశారు. దళితబంధు ఈటెల రాజేందర్ వల్లే వచ్చిందని, లబ్దిదారులు ఈటల, మోదీ ఫొటోలు పెట్టుకోవాలని చెప్పారు. బీఆర్ఎస్ పేరుతో వైఫల్యాలపై ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారన్న కిషన్ రెడ్డి... సంగ్రామ యాత్రకు ప్రజలు దీవించి అండగా ఉండాలని కోరారు. తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని ప్రభుత్వంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగినట్లు కేసీఆర్ సర్కార్ వ్యవహరిస్తోందన్నారు. ఫామ్‌హౌస్‌లో పండుకునే కేసీఆర్ బీఆర్ఎస్ తో బీజేపీ ని, మోదీని అడ్డుకుంటారంట అని ఎద్దేవా చేశారు. ఎన్ని బీఆర్ఎస్‌లు, ఎంఐఎంలు కలిసి వచ్చినా మోదీని అడ్డుకోలేరన్నారు. మోదీ మూడోసారి ప్రధాని అవడం ఖాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీదే అధికారమని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ నేతల అవినీతి సొమ్ము కక్కించి పేదలకు ఇస్తామన్నారు. గ్రానైట్, ఇసుక క్వారీలు కల్వకుంట్ల కుటుంబ చేతుల్లో ఉన్నాయని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలను అణచివేయడం, ప్రజాధనాన్ని దోపిడీ చేయడం జరుగుతోందన్నారు. బీజేపీ, ఈటలను ఓడించేందుకే దళితబంధు తెచ్చారని ఆయన పేర్కొన్నారు.

మంగేళలో పలువురు టిఆర్ఎస్‌లో చేరిక

బీర్పూర్ నవంబర్ 29 (ప్రజామంటలు): నాటి ఉద్యమనాయకుడు కేసీఆర్ దీక్ష ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రం అని ఎమ్మేల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. బీర్పూర్ మండల మంగెల గ్రామం నుండి కాంగ్రెస్, బీజేపీ పార్టీ లకు కి చెందిన 30



మంది కార్యకర్తలు టీఆరెఎస్ పార్టీ లో చేరగా టీఆరెఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మేల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో కెడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు,మాజీ జెడ్పీటీసీ ముక్క శంకర్, సర్పంచ్ నరేందర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శీలం రమేష్, నాయకులు రాస శంకర్, గ్రామ యూత్ అధ్యక్షుడు శాజన్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి మరమ్మత్తుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్

రాయికల్ నవంబర్ 29 (ప్రజామంటలు): రాయికల్ మండల ధర్మాజీ పేట్ గ్రామ గాంధీ తాండాలో 17 లక్షల నిధులతో నిర్మిస్తున్న రహదారి బ్రిడ్జి మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మేల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో

ఎంపీపీ సంధ్య రాణి సురేందర్ నాయక్, జెడ్పీటీసీ అశ్విని జాదవ్, సర్పంచ్ స్నేహాలత హరీష్, మండల పార్టీ అధ్యక్షుడు కొల శ్రీనివాస్, రైతు బంధు సమితి కన్వీనర్ మోహన్ రావు, ఉప సర్పంచ్ వెంకటేష్, గ్రామ శాఖ చిరంజీవి, మండల పార్టీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ గంగారాజం, దేశాయి, తిరుపతి, రాజశేఖర్, సంజీవ్, అభి, నాయకులు, మండల సర్పంచులు, ఎంపిటిసి లు, ఉప సర్పంచ్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాలలో సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు

జగిత్యాల నవంబర్ 29 (ప్రజామంటలు): జిల్లాలోని పలు ఆలయాలలో సుబ్రమణ్య షష్ఠి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుబ్రమణ్య స్వామి ఆలయాలతో పాటు పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. జగిత్యాల పట్టణంలోని శ్రీ సుబ్రమణ్య

స్వామి ఆలయంతో పాటు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయాలలో సుబ్రమణ్య షష్ఠి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి . తెల్లవారు జామునుంచి విశేష సంఖ్యలో భక్తులు, అయ్యప్ప స్వాములు శ్రీ సుబ్రమణ్య స్వామి మూల విరాట్టుకు స్వయంగా భక్తులు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. పాల్గొని స్వామి వారికి స్వయంగా అభిషేకాలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వహకులు అన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు కమటాల శ్రీనివాస్, మార కైలాసం, చైతన్య కిషన్, దశరథ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మిపతి తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వెలమ సంక్షేమ మండలిలో ఇటీవల అధ్యక్షులుగా ఎన్నికైన యాచమనేని వెంకటేశ్వరరావు, కోశాధికారి మెన్నేని దామోదర్ రావు లను సన్మానం చేసిన వెల్దుర్తి వెలమ సంఘ సభ్యులు

జీవిత బీమాపై పోస్టల్ అధికారుల ఇంటింటి ప్రచారం

మల్లాపూర్ నవంబర్ 29 (ప్రజామంటలు): మల్లాపూర్ మండల్ మొగిలిపేట గ్రామంలో తపాలా జీవిత బీమాపై పోస్టల్ అధికారులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పోస్టల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో సేవింగ్ ఖాతాలు, రికరింగ్ డిపాజిట్లు,



గ్రామీణ తపాలా జీవిత భీమా వంటి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ రామకృష్ణ తోపాటు మండలంలోని తపాలా ఉద్యోగులు, రాజేశం, శేఖర్, ఆత్మారం, యాదుళ్ళ, ఉమామహేష్, సంగీత, స్వాతి, రమణ, శ్రీనివాస్, రవితేజ, భూమయ్య, భూమేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

జనగామలో కోతులు, కుక్కలు, పందుల బాధల నుండి విముక్తి కలిగించండి

జనగామ నవంబర్ 29 (ప్రజామంటలు): జనగామ మున్సిపల్ సర్వసభ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యాతిథిగా అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త మాట్లాడుతూ జనగామ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిధులు సమకూర్చుకోవాలని,ఈ ప్రాంత ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీల నుండి నిధులు సేకరించాలని, కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు

సేకరించాలని అందుకు తమ పక్షాన పూర్తి సహకారం ఉంటుందని గతంలో కూడా చెప్పామని అన్నారు. వ్యాపారస్తులకు ట్రేడ్ లైసెన్స్ విషయంలో వెసులుబాటు కల్పించాలని, కరోనా వల్ల రెండు సంవత్సరాల వ్యాపారం లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వార్డులో పనులు శాంక్షన్ అయినా కూడా పనులు ప్రారంభం కావడం లేదని, వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభించాలని, గత కౌన్సిల్ సమావేశంలో 25 లక్షల రూపాయలు ఇంటి నెంబర్ల కోసం కేటాయించినప్పుడు వ్యతిరేకించామని అయినా బిల్లు పాస్ చేశారని విమర్శించారు. ప్రజలు స్వచ్ఛంద సంస్థలు పలు పార్టీ నాయకులు కూడా దీనినీ వ్యతిరేకించాలని అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని గత కౌన్సిల్లో ఆమోదం పొందిన దానిని పున పరిశీలించి రద్దు చేయాలని చేయాలని కోరారు. ఆడిట్ ఎందుకు జరగడం లేదు అన్న సమాధానానికి కమిషనర్ డిసెంబర్ 10 నుండి ప్రారంభము అవుతుందని చెప్పారు. మున్సిపల్ రిజిస్ట్రేషన్ లేని వెహికల్స్ కు వెంటనే రిజిస్ట్రేషన్ చేయించాలని అన్నారు. సందర్భంగా 9 వార్డు కౌన్సిలర్ చందర్ మాట్లాడుతూ ఎస్సీ నిధులు వార్డులలో ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు. 24 వార్డు కౌన్సిలర్ మల్లేష్ మాట్లాడుతూ గతంలో ఎన్నో సార్లు చెప్పిన పనులు కావడంలేదని,వార్డు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. అదేవిధంగా కరెంటు పోల్స్ కూడా ఎన్నిసార్లు చెప్పినా మంజూరు చేయడం లేదని అన్నారు. కౌన్సిలర్ అనిత మాట్లాడుతూ... పలువురు కౌన్సిలర్లు జోక్యం చేసుకుం టున్నారని, వార్డులో వారి జోక్యం చేసుకోదని అన్నారు. కౌన్సిలర్స్, పాండు బండ పద్మ మాట్లాడుతూ రైల్వే స్టేషన్ నుండి బస్టాండ్ వరకు రోడ్డు ఇరువైపులా పెట్టుకొని రోడ్డు ఆక్రమించుకొని వ్యాపార చేస్తున్న వారిని తొలగించాలని దీనివల్ల ట్రాఫిక్ ఇబ్బంది బాగా అవుతుందని అన్నారు. కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.... వాటర్ శుద్ధిగా లేకపోవడం వలన ప్రజలు వాటర్ ప్లాంట్ లో వాటర్ కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వెంటనే శుద్ధి అయిన వాటర్ ను ప్రజలకు సప్లై చేయాలని కోరారు. జక్కుల అనిత మాట్లాడుతూ ప్రజాసమస్యలు పరిష్కరించని సమావేశాలు ఎందుకు ఏజండాలు ఎందుకు అని ప్రశ్నించారు. వార్డులో పేరుకుపోయిన సమస్యలపై కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లాగ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం దారుణం గత రెండు సంవత్సరాల నుండి విద్యుత్ స్తంభాల ఏర్పాటు పై అడుగుతున్న వచ్చే సమావేశంలో తప్పక చేరుస్తామని చెప్పడం మళ్లి చేర్చకపోవడం దారుణమని, ఈ సమస్యపై గత సమావేశంలో పోడియం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసి వందే అప్పుడు ఈ సమావేశంలో చేరుస్తామని మాటఇచ్చి ఇప్పుడు చేర్చకపోవడం పై అడుగగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో వాదోపవాదాలు జరుగుతున్న సమయంలో అడిషనల్ కలెక్టర్ జోక్యం చేసుకుని రెండు సంవత్సరాల (రెండు సంవత్సరాల క్రితం నేను పెట్టిన దరఖాస్తు తీసుకుని) నుండి ప్రజలకు ఉపయోగపడే పనులు చేయకపోవడం ఏంటని అధికారులను మందలించి వచ్చే నెలలో ఈ పని అయిపోవాలని ఆదేశిచ్చారు. నేను మాత్రం ప్రజా సమస్యలు పరిష్కరించని సమావేశాలు ఏజండాలు ఎందుకని సాదారణ నిధులను కేవలం బిల్లుల కోసం వాడుకుంటున్నారు తప్ప ప్రజల అవసారాలకు వాడకపోవడమెంటని నిలదీసి సమావేశము నుండి బయటి వెళ్లారు. అలాగే అడిటింగ్ ఎప్పుడని అడుగగా కమిషనర్ గారు నేనొచ్చి రెండు నెలలు అవుతున్నదని ఇన్ని రోజులు ఏమిచేసారని మీరెందుకు చెపియ్యలేదని పత్రికలలో అలాగే రాస్తారని అసహనం వ్యక్తం చేయగా కమిషనర్ మీరా నేనా ఇది పద్ధతి కాదని సమాధానం చెప్పే తీరు ఇదికాదని కథనాలకు వివరణ ఇచ్చేపని కమిషనర్ గా బాద్యత మీది అని నిలదీయడంతో డిసెంబర్ లో చేపిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా దాదాపు చాలామంది కౌన్సిలర్లు కౌన్సిలర్లు పట్టణంలో కోతుల బాధ కుక్కల బాధ పందుల బాధ విపరీతంగా ఉందని వెంటనే పరిష్కరించాలని కోరారు. కౌన్సిలర్ వంగాల కళ్యాణి కమలమ్మ, పాకా రమ, ఉడుగుల శ్రీలత మాట్లాడుతూ వార్డులో బ్లీచింగ్ పౌడర్ ఫాగింగ్ స్ప్రే చేయడం లేదని, దీనివల్ల దోమల బాధ ఎక్కువ అవుతుందని అన్నారు. ఎండి సమద్ మాట్లాడుతూ.... అమ్మబావి గల వైన్స్ వద్ద రోడ్డు మీద వచ్చి తాగుతున్నారని , ఈ విషయం గతంలో చెప్పిన ఇంతవరకు వాటిని చర్య తీసుకోలేదని దీనివలన వార్డులో మహిళలకు చిన్నపిల్లలకు చాలా ఇబ్బంది అవుతుందని అన్నారు.18 ఏజెండ అంశాలతో పాటు మూడు టేబుల్ ఏ జెండాలు ఆమోదం తెలపారు. ఇంతకుముందు స్వచ్ఛ సర్వేక్షణ భాగంగా పనిచేసే కార్మికులకు సన్మానం చేయడం జరిగిందని, చార్లబుడ్ల మాలతిని స్వచ్ఛ సర్వేక్షణ బ్రాండ్ అంబాసిడర్ గా నియమించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ మాట్లాడుతూ.... మీ సమస్యలన్నీ నోట్ చేసుకోవడం జరుగుతుందని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, మీవంతు కృషి చేయాలని వార్డుల అభివృద్ధిలో పెట్టుకొని పని చేయాలని అందరూ కూడా కౌన్సిలర్లు మీటింగ్ కు తప్పనిసరిగా హాజరై చివరి వరకు కూడా ఉండాలని 30 మంది గాని ఇప్పుడు 20 మంది మాత్రమే ఉన్నారని అలా కాకుండా సమావేశం ముగిసే వరకు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె. రజిత, డిఈ చంద్రమౌళి వైస్ చైర్మన్ రాంప్రసాద్ కౌన్సిలర్లు కో ఆప్షన్ మెంబర్లు పాల్గొన్నారు.

జనసంద్రమైన యువసమ్మేళనం

నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవ సమితి ఆధ్వర్యంలో యువ సమ్మేళనం

జనగామ నవంబర్ 29 (ప్రజామంటలు): జనగామ జిల్లా కేంద్రంలో నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవ సమితీ ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా యువ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ముఖ్య వక్తులుగా తెలంగాణ రాష్ట్ర సహ ప్రాంత ప్రచారక్ కల్పగురి ప్రభుకుమార్ , ఇతిహాస సంకల్పన సమితి గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి, రచయిత, వక్త ముదిగొండ ఇందు శేఖర్ గమ, ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి పాల్గొనగా ప్రధాన కార్యదర్శి ప్రముఖ రచయిత డాక్టర్ మోహనకృష్ణ భార్గవ తనదైన శైలిలో వ్యాఖ్యానం తో అలరించారు. సాంప్రదాయ కూచిపూడి నృత్యంతో కార్యక్రమాన్ని ఆరంభించగా, జ్యోతిప్రజ్వలన, వందేమాతర గేయాలాపన, వయక్తిక్ గీత్ లతో సాగిన సభలో వక్త ఇందుశేఖర్ జీ పదునైన ప్రసంగంతో సభలో పాల్గొన్న యువతలో చైతన్యాన్ని నింపారు. కనుమరుగవుతున్న నిజమైన నైజాం విముక్త పోరాట చరిత్ర వెలుగులోకి రావాలన్నారు. మాట్లాడుతూ నైజాం విముక్త పోరాటంలో పాల్గొన్న ఉద్యమకారులు, అమరులు వారి చరిత్రలను, అమరుల త్యాగాలను కీర్తించారు. జనగామ పరిసర ప్రాంతాలలో నైజాం పోరాటాల్లో జరిగిన ముఖ్య సంఘటనలను యువతకు చేరవేసారు. వీర బైరాన్ పల్లి నెత్తుడి గాథ, కడవెండి దొడ్డి కొమురయ్య, నల్ల నర్సింహ్ములు, పాలకుర్తి చాకలి ఐలమ్మ వంటి మహనీయుల ఉద్యమ చరిత్ర స్ఫూర్తివంతమైన విషయాలను తెలిపారు. నిజాం నవాబులు, రజాకార్ల దాష్టికాలను, ప్రజలపై జరిగిన దోపిడీ అకృత్యాలను, మహిళలపై జరిగిన అఘాయిత్యాలను కన్నీటి చరిత్రను తెలిపారు. సుదీర్ఘ ప్రసంగంలో వాస్తవిక చరిత్ర పాఠ్యపుస్తకాల్లో లిఖించబడాలని కోరారు. ప్రభు కుమార్ మాట్లాడుతూ నవ భారత నిర్మాణంలో యువత పాత్రని తెలుపుతూ అమరుల త్యాగాల ద్వారా యువత స్ఫూర్తి పొందవలసిన అంశాలను బోధించారు. సంస్కృతిపై జరుగుతున్న దాడులను నిలవరించుకొని భిన్నత్వంలో ఏకత్వం అనే విధంగా కుల, మత, వర్గ, జాతీ భేదాలను విడనాడి దేశ అభివృద్ధి కోసం ముందడుగు వేయాలన్నారు. సాహిత్య సంపదని, సంస్కృతిని కాపాడుకోవలసిన బాధ్యత యువతపై ఉన్నదని

అన్నారు. మానసిక, శారీరక వికసానికి, చైతన్యానికి యువత కృషిచేయాలన్నారు. అసలైన నిజాం విముక్త పోరాట చరిత్ర సమాజానికి తెలిసేలా యువత ఇంటింటి జన జాగరణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ విభాగ్ సహ కార్యావహ మేక బాలసిద్ధయ్య, ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు గాదె చంద్రశేఖర్ రావు, అయిలా సోమనర్సింహ్మాచారి, కార్యదర్శులు రమావత్ దేశురాథోడ్, మాస రాజు, నాయిని ఎల్లారెడ్డి, నిమ్మతి శ్రీనివాస్ రెడ్డి, పుష్పకుమారి తదితర ఉత్సవ సమితి సభ్యులు, సమన్వయ కర్తలు, జనగామ జిల్లాలోని అన్ని మండలాల నుండి విద్యార్థిని విద్యార్థులు, యువతీ యువకులు భారీ సంఖ్యలో పాల్గొనగా, కోశాధికారి కృష్ణజీవన్ బజాజ్ వందన సమర్పణ చేశారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగించారు.

ఆడబిడ్డపై భౌతిక దాడులకు పాల్పడడం సరైందికాదు

వైఎస్ విగ్రహం ధ్వంసం చేయడం హేయమైన చర్య

వైఎస్ విగ్రహాన్ని పునః ప్రతిష్ట చేయాలి

పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి డిమాండ్

జగిత్యాల నవంబర్ 29 (ప్రజామంటలు): తెలంగాణలో రాజకీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఒక మహిళా ఉండకూడదా అని మాజీ మంత్రి,కాంగ్రెస్ సీనియర్ నేత,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాల తీరుపై ప్రశ్నించారు జగిత్యాల లోని ఇందిరా భవన్ లో మంగళ వారం జీవన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా పాద యాత్రలు చేపడితే అన్నీ అనుమతులున్నా పోలీసులు అడ్డుకోవడ0 విచారకరమన్నారు. రాజకీయాల్లో ఆరోపణలు, ప్రత్యారోపణలు సాధారణమని చెబుతూ అసత్య ఆరోపణలు చేస్తే చట్టపరంగా చర్యలకు ఉపక్రమించాలి కానీ ఆడబిడ్డ అని చూడకుండా భౌతిక దాడులకు దిగడం సరైన పద్ధతి కాదన్నారు. వైఎస్ షర్మిలపై వరంగల్ లో జరిగిన దాడిని జీవన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. వైఎస్ షర్మిల చేపట్టిన యాత్రకు రక్షణ కల్పించడంలో పోలీసులు విఫలమయ్యారని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులు పోలీసులు ఉండగానే షర్మిల వాహనానికి నిప్పు పెట్టడం సహించరానిదన్నారు. ప్రజా ప్రస్థానం పేరుతో వైఎస్ షర్మిల చేస్తున్న పాద యాత్రలో భాగంగా అధికార పార్టీ ఎమ్మెల్యే అనుచరులు వైఎస్ఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం పట్ల ఎమ్మెల్సీ ఆగ్రహం వ్యక్తం చేశారు. షర్మిల పాదయాత్రను అడ్డుకోవడం, దాడులు చేయడం ఇదేం సంస్కృతని జీవన్ రెడ్డి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. విగ్రహం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, వై ఎస్ విగ్రహాన్ని పునః ప్రతిష్ట చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండు చేసారు.

సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మీ దేవేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్, పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కళ్లెపెల్లి దుర్గయ్య, మాజీ కౌన్సిలర్లు గాజుల రాజేందర్, పుప్పాల అశోక్, మాజీ ఎంపిపి ధర రమేష్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా మధు, చందా రాధాకిషన్, తదితరులున్నారు.

సుబ్రహ్మణ్య స్వామి జన్మదిన వేడుకలు

జగిత్యాల నవంబర్ 29 (ప్రజామంటలు): సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో స్వామి వారి జన్మదినము సుబ్రమణ్య షష్టి పురస్కరించుకొని ఉదయము 6 గంటల నుండి మొదలుకొని మధ్యాహ్నం రెండు గంటల వరకు విశేషంగా అభిషేక కార్యక్రమము

(క్షీరాభిషేక కార్యక్రమం) జరిగింది ఈ పర్యాయము సుబ్రమణ్య షష్టి సందర్భంగా స్వామివారికి నేరుగా అభిషేక జలము స్వామివారిని అభిషేకించే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ప్రజలే కాకుండా పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొనగా పట్టభద్రుల ఎమ్మెల్సీ శాసనమండలి సభ్యులు టి. జీవన్ రెడ్డి, జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్, మాజీ పురపాలక సంఘ అధ్యక్షులు గిరి నాగ భూషణం, విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి తదితరులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీలలో ఏకశిల హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

జనగామ నవంబర్ 29 (ప్రజామంటలు): హైదరాబాద్ బోడుప్పల్ లోని బండి ఆంజనేయులు గార్డెన్స్ లో జరిగిన బిఆర్ అంబేడ్కర్ కప్ జాతీయ స్థాయి కరాటే పోటీలలో జనగామకు చెందిన ఏకశిల హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్ 14 సంవత్సరాల

కుమిటే విభాగంలో ఆరవ తరగతి చదువుతున్న ఓరుగంటి అక్షిత్ మణివర్ధన్ బంగారు పతకం గెలుపొందగా, అండర్ 8 సంవత్సరాల కటాస్ విభాగంలో నాలుగవ తరగతి చదువుతున్న నిక్షిత్ మణివర్ధన్ వెండి పతకం సాధించారు. విద్యార్థులతో పాటు కరాటే మాస్టర్ సంతోష్ కుమార్ ను ప్రిన్సిపాల్ రంగు శ్రీనివాస్ అభినందించి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ఆత్మరక్షణకు కరాటే అవసరమని,ప్రస్తుత సమయంలో మహిలలపై జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు ముఖ్యంగా బాలికలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. పథకాలు సాధించిన విద్యార్థులను పిఇటి కృష్ణ, ఏడి విక్రమ్, ఏఓ ప్రవీణ్, విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ మాస్టర్ సంతోష్ కుమార్ తదితరులు అభినందించారు.

ఆర్థిక దివాళా పథకాలను రద్దు చేయాల్సిందే!

పథకం ఏదైనా పాలకుల దృష్టి కోణం మాత్రం ఓటే... ఏ పథకమయినా ఓటును దృష్టిలో పెట్టుకునే ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్రాల ఆర్థిక ప్రగతి కుంటుపడుతోంది. అభివృద్ధి కార్యక్రమాలు వెనక్కి పోతున్నాయి. కనీసం రోడ్లు కూడా వేయలేని దుస్థితిలో అనేక రాష్ట్రాలు ఉన్నాయి. ఇందుకు ఉభయ తెలుగు రాష్ట్రాలు కూడా మినహాయింపు కాదు. తెలుగు రాష్ట్రాల్లో రోడ్లు అధ్వాన్న స్థితికి చేరుకు న్నాయి. వాహనాలు నడపాలంటేనే భయం కలుగుతోంది. దేశం లేదా రాష్ట్రాల్లో మౌళిక వసతులు పెంచి, ప్రజల జీవన ప్రమాణాలకు అనుగుణంగా విద్యా వైద్యంతో పాటు ఉపాధి రంగాలను ప్రోత్సహించాల్సిన పాలకులు తాత్కాలిక ఉపశమనం కలిగించే లేపనాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇలా పథకాలు వెల్లువలా ప్రవహిస్తున్నాయి. డబ్బులను పందేరం చేయకుండా నిరోధించే వ్యవస్థ ఏదీ మనదగ్గర లేకపోవడంతో పన్నులతో బాదడం.. పథకాలు పెట్టడం అన్నచందంగా పాలన సాగుతోంది. ఎపిలో అయితే సిఎం జగన్ చేతికి ఎముక లేదన్నట్లుగా నగదును బదిలీ చేస్తేస్తున్నారు. అదే అద్భుత పాలనగా ప్రకటించు కుంటున్నారు. ఈ క్రమంలో ఇంతింతై వటుడింతై అన్న ట్లుగా ఆర్థిక భారం అనకొండలా పెరిగిపోతోంది. దీనికి ఎక్కడ అంతం అన్నది ప్రజలంతా ఆలోచన చేయాలి. పథకాల వల్ల జరుగుతున్న మంచీ చెడులను చర్చించాలి. ఒక్కో పథకంతో ఒక్కో వర్గాన్ని ఆకట్టుకోవడం ద్వారా ఓట్లు రాల్చే చెట్లలాగా వాటిని పెంచి పోషించడం వల్ల ఆర్థిక ప్రగతి కుంటు పడగలదు. మా తరవాత ఎవరేమైతే మాకేంటని అనుకుంటే సరిపోదు. కిలో రూపాయి బియ్యం పథకం ప్రవేశ పెట్టిన కిరణ్ కుమార్ రెడ్డి రాజకీయంగా ఎక్కడా లేకుండా పోయారు. పథకాల వడ్డింపులు ఇప్పుడు నిరంతరాయంగా సాగుతున్నాయి. వీటికి మోడీ కూడా అతీతుడేం కాదు. అయితే పన్నలు రూపంలో వసూలు చేస్తున్న డబ్బును ప్రజలు తమకు అధికారం ఇచ్చారన్న అహంతో ఇలా పంచడం ఎంతవరకు సమంజసమో నిలదీయాల్సి ఉంది. తెలంగాణలో దళితులకు తీసుకుని వచ్చిన దళితబంధు కేవలం డబ్బుల పంపిణీ పథకంగా చూడాల్సిందే. ఇప్పుడది కమీషన్లకు దారితీస్తోంది. పథకాన్ని పొందాలనుకున్న వారి నుంచి ఫిఫ్టీ ఫిఫ్టీ కింద వసూళ్లకు తెగబడుతున్నారు. నిజానికి వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు చూపించి, ఇల్లు కట్టించి ఉన్నతంగా తీర్చిదిద్దేలా చేస్తే ఈ దుబారా అసవరం వచ్చేది కాదు. కానీ ఇక్కడ ఓట్లు కూడా రాల్చుకోవాలి కనుక నేరుగా డబ్బులు వెదజల్లే పథకంగా రూపు దిద్దుకుంటోంది. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ అంటరానితనం, రెండు గ్లాసుల విధానం అమల్లో ఉంది. దళితులు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా ఎంతో వెనుకబడి ఉన్నారు. వారిని ఆర్థికంగా గుప్పిట్లో పెట్టుకున్న సమాజం చిన్న చూపు చూస్తోంది. రాష్ట్రం లో ఎక్కడ ఉపఎన్నికలు జరిగినా కేసీఆర్ ప్రభుత్వ ప్రాధాన్యాలు మారిపోతుంటాయి.

హుజూరాబాద్ ఉపఎన్నిక పుణ్యమా అని దళితబంధు పథకం పురుడు పోసుకుంది. దాంతో ఇప్పుడు ఆ పథకం గురించి కేసీఆర్ అద్భుతమని చెబుతున్నారు. దళితుల కు మంచి జరుగుతోందనే పథకం అయితే ఎంతమందికి మంచి చేయగలరో చెప్పాలి.రాజకీయ ప్రయోజనం పొందడం కోసమే దళితబంధు పథకం అమలు చేస్తున్నారని వేరుగా చప్పాల్సిన అసవరం లేదు. ఈ క్రమంలో విపక్షాలు దళితబంధుతో పాటు, గిరిజన బంధు, మైనార్టీ బంధు కావాలన్న నినాదాలను తెరపైకి తెచ్చి ఆయా వర్గాలను రెచ్చగొడుతున్నాయి. రాజకీయ లబ్ది కోసం కేసీఆర్ ఆవిష్కరించిన దళితబంధు పథకం ఆయనకు మేలు చేస్తుందా లేదా అన్నది భవిష్యత్‌లో తేల్చనుంది. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న టీఆర్ఎస్ నాయ కులు, మంత్రులకు మాత్రం అది అదనపు ఆదాయాన్ని సమకూర్చే పథకంగా మారింది. దళితబంధు తరహాలో తమకు కూడా ఇటువంటి పథకం అమలు చేయాలని సమాజంలోని వివిధ వర్గాల నుంచి ఇప్పటికే డిమాండ్లు మొదలయ్యాయి. దళితబంధు కింద ఒక్కో కుటుంబానికి ప్రభుత్వం నుంచి పది లక్షల రూపాయల చొప్పున పంచిపెట్ట నున్నందున తమకు కూడా అలాగే ఇవ్వాలని బీసీలు, ఆదివాసీలు కోరడం మొదలైంది. ఇది ఎక్కడి వరకు దారితీస్తుందో తెలియదు. దళితబంధును అమలు చేస్తున్నందున ఈ పథకం ఫలాలు తమకు ఎప్పుడు అందుతాయోనని మిగతా నియోజకవర్గాలకు చెందిన దళితులు అప్పుడే డిమాండ్లు పెట్టారు. అలాగే వివిధ రాజకీయ పార్టీలు కూడా వారిని ఎగదోస్తూనే ఉంటాయని గుర్తించాలి. లబ్దిదారుల ఎంపికలో న్యాయం జరగడం లేదని అప్పుడే రభస జరగడాన్ని చూశాం. అదే సమయంలో దళితులు మాత్రమే ఓటర్లా? మేం కాదా? అని బీసీలు, ఇతర వర్గాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి పథకాలు నిజంగానే భస్మాసుర హస్తంలా తయారవుతాయ నడంలో సందేహం లేదు. అదే సమయంలో తమ నియోజకవర్గంలో అభివృద్ధి కావాలంటే ఉపఎన్నిక రావాల్సిందేనన్న డిమాండ్లు పుట్టుకుని వస్తున్నాయి. తమ నియోజకవర్గాలకు చెందిన శాసనసభ్యులు రాజీనామాలు చేసి ఉపఎన్నికలకు మార్గం సుగమం చేయాలని ప్రజల నుంచి డిమాండ్లు వస్తున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ సదుద్దేశ్యంతోనే దళితబంధును ప్రవేశపెట్టినా అది విపరీత పరిణామాలకు దారితీసే ప్రమాదం కూడా పొచి ఉంది. అనవస రంగా పందేరాల ద్వారా తేనెతుట్టెను కదిపి నట్లుగానే భావించాలి. ప్రజలలో ఆశలు పుట్టించడం వల్ల అవి నెరవేర్చకపోతే వ్యూహం బెడిసి కొట్టే ప్రమాదం లేకపోలేదు. మరోవైపు కేంద్రప్రభుత్వం విధిస్తున్న షరతుల వల్ల ఎడాపెడా అప్పులు చేయడానికి కూడా వీలు లేని పరిస్థితి ఏర్పడింది. దీనిని అధిగమించేందుకు ఎలాంటి కార్యక్రమాలు చేపడతారన్నదే ముఖ్యం. నిజానికి దేశంతో పాటు అనేక రాష్ట్రాల్లో దళితుల పరిస్థితి దారుణంగా ఉంది. వారికి మంచి జరుగుందని ఇంకా ఎంతకాలం వేచి చూడగలం. ఏదో రకంగా వారికి మంచి జరిగి వారు తమ కాళ్లమీద తాము నిలబడగలిగితే మంచిదే. దేశవ్యాప్తంగా దళితుల స్థితిగతులపై అధ్యయనం జరగాలి. ఎపిలో అయితే దళితులపట్ల ఇంకా కవివక్ష కొనసాగుతోంది. దళితులు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా ఎంతో వెనుకబడి ఉన్నారు. అయితే ఉచిత పథకాల తీరుతో బడ్జెట్ లెక్కలు మారుతున్నాయి. బడ్జెట్‌ను మించి హామీలు గుప్పిస్తున్నారు. దీంతో రానురాను ఇవి మోయలేని భారంగా మారనున్నాయి. అలాగే అన్ని కులాలు, వర్గాల వారు తమకో ..అంటూ రాగం తీస్తున్నారు. ఈ క్రమంలో ఈ పథకాలు గుదిబండగా మారుతున్నాయి. వీటిని సమీక్షించాల్సిన అవసరం ఏర్పడింది. నగదు బదిలీలు, పథకాలను ప్రజలు ఎప్పుడూ కోరుకుంటూనే ఉంటారు. అయితే అర్హులకు మాత్రమే పథకాలు అందితే తప్పులేదు.

సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

తడి డబ్బులు

"నా ప్యాంటు జేబులో డబ్బులు ఉండాలి నీవు గాని ఏమైనా తీసావా అమ్మ!? "అనీ కోడల్ని అడిగాడు వెంకటేశం.

"నేను ఏమి చూడలేదండి, మీ మాసిన బట్టలన్నీ ఇందాకే చాకలికి వేశానండి" అని బదులిచ్చింది కోడలు కోమలి.

"అదేంటి బట్టల్లో డబ్బులు గట్రా ఉన్నాయో లేదో చూడకుండానే వేసేసావా!?" అని కాస్త కసురు కొన్నాడు వెంకటేశం.

"ఎప్పుడు మన ఇంట్లో డబ్బులు పోలేదు మరి ఏంటో మాయదారి సంత" అంటూ వంటింట్లో నుండి విసుక్కో సాగింది అత్త అనసూయ.

"అంటే నేనే ఆ డబ్బులు తీశానన" అంటూ బోరున ఏడవసాగింది కోమలి.

పక్కింటి పల్లాలమ్మ వచ్చి కోమల్ని వాదార్చింది.

" చూడు పెద్దమ్మ మా అత్తయ్య మామయ్య నన్ను అనుమానిస్తున్నారు, నేను పేదింటి పిల్లననే కదా నాకు ఈ అనుమానం "అంటూ వాపోయింది

"నీవేమీ బాధ పడకమ్మా" అంటూ ఆ వీధిలోని చాకలి సత్తయ్య ఇంటికి వెళ్ళింది పల్లాలమ్మ.

"వెంకటేశం ఇంట్లో బట్టలు పట్టుకొచ్చారట! ఒకవేళ బట్టల్లో వాళ్ల డబ్బులు గానీ తీస్తే కాస్త ఇచ్చేయండర్రా, మీ తాత తండ్రులు దగ్గర నుండి మా ఇళ్లలో బట్టలు ఉతుకుతున్నారు. చెడ్డతనం రావడానికి క్షణం పట్టదు, మంచితనం రావడాని కే మాత్రం చాలా కాలం పడుతుంది "అని మంద లించింది పల్లాలమ్మ.

కాసేపటికి "మా కోడలు పిల్ల మీ బట్టల్లో ఉన్న డబ్బులు! చూడ కుండానే నానబెట్టేసిందండి, మీ డబ్బులు పోయాయని తెలిశాక, తీరా చూస్తే ఆ డబ్బులు మీ ప్యాంటు జేబులోనే ఉండిపోనాయండీ !!"అంటూ సత్తయ్య తడి డబ్బులు వెంకటేశం చేతిలో పెట్టాడు.

కోడలి కోమలి కళ్ళల్లో ఆనందభాష్పాలు కారాయి. "అయిందేదో అయింది ఆ తడినోట్లను ఆర పెట్టండర్రా" అని గట్టిగా అంది పక్కింటి పల్లాలమ్మ.

- అమ్మిన వెంకట అమ్మిరాజు
పేరూరు -ములుగు (జిల్లా)
94407 08656

ఇద్దరు స్నేహితులు

మల్లాపురం అనే ఊరిలో రమేష్, వీక్షిత్ అనే ఇద్దరు స్నేహితులు ఉండేవారు. వారు బాగా చదువుకునేవారు. వీక్షిత్ కొంచెం చదువులో వెనక బడేవాడు. రమేష్ ఎంత చెప్పినా పట్టించుకునేవాడు కాదు. వీక్షిత్ వాళ్ళ అమ్మా నాన్నలు హాస్టల్లో వేశారు. రమేష్ వీక్షిత్ ను విడిచిపెట్టలేకపోయాడు.తల్లిదండ్రులను ఒప్పించి రమేష్ కూడా హాస్టల్ కు వెళ్ళాడు.అప్పుడు వీక్షిత్ చాలా సంతోషించాడు.

ఇప్పుడు రమేష్ మాటలు విని వీక్షిత్ బాగా చదువుకున్నాడు.ఇద్దరు బాగా కష్టపడి చదివి పరీక్షలు వ్రాసారు.ఇద్దరికి మొదటి ర్యాంకు వచ్చింది. ఒకరిని విడిచిపెట్టి మరొకరు ఉండలేక పోయారు.

పదవ తరగతి ఫలితాలలో రమేష్‌కు 10/10 వీక్షిత్ కు10/10 వచ్చాయి.ఇద్దరికి బాసరలో సీటు వచ్చింది మళ్ళీ ఇద్దరు కలుసుకున్నారు. మళ్ళీ ఇద్దరు ఒకటే ఎం.పి.సి గ్రూపు తీసుకున్నారు కొన్నీ రోజుల తర్వాత డిగ్రీ పూర్తయింది చదువు పూర్తయిన తర్వాత వారి ఇద్దరికి సాఫ్టేర్ ఉద్యోగాలు వచ్చాయి. వాళ్ల అమ్మానాన్నలు కూడా సంతోషించారు. ఎవరి ఉద్యోగంలో వారు ఉన్నారు.

ఒక రోజు గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస్ సర్ ను కలుసుకోవడానికి రమేష్, వీక్షిత్‌లు ఇంటికి వచ్చారు.శ్రీనివాస్ సర్ కు నమస్కారం చేసి ,తమ ఉద్యోగాల గురించి చెప్పారు.

" మీరు మాకు 10వ తరగతిలో గణితం చెప్పారు. మీరు మాకు గణితం బాగుగా చెప్పడం వల్లనే మేము ఇంత పెద్ద ఉద్యగాల్లో ఉన్నాము.మీకు జీవితాంతం రుణపడి ఉంటాము " అన్నారు.

ఎంత ఎదిగినా,గురువును మరిచిపోకుండా,ఇంటికి వచ్చి పలకరించిన శిష్యులను చూసి శ్రీనివాస్ సారు సంతోషంతో వారిని దీవించాడు.

- చల్ల అక్షిత, 7వ తరగతి
లక్ష్మీ దేవిపల్లి, సిద్దిపేట జిల్లా
98493 32458

అనంత మహిమాన్వితుడు దత్తాత్రేయుడు

నవంబర్ 30 నుండి డిసెంబర్ 7 వరకు దత్త నవరాత్రులు

గోదావరీ తీరస్థ పుణ్యతీర్థమైన ధర్మపురి క్షేత్రంలో దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవ వేడుకల నిర్వహణకై విస్తఅత ఏర్పాట్లు గావిస్తున్నారు. గోదావరి తీరంలో వెలసిన శ్రీ దత్తాత్రేయ దేవా లయంలో త్రిమూర్తుల స్వరూపుడు, త్రిముఖ దేహుడు, దేవుడు అయిన దత్తాత్రేయ దివ్య మంగళ పాలరాతి విగ్రహం కలిగి మిగుల మనోజ్ఞమయినదియై ఉంది. కఅత, త్రేతాది యుగాల్లో విష్ణుమూర్తి రాక్షస సంహారార్థం భువిపై అవతరించారు. అజ్ఞా నమనే చీకటిని తొలగించి, జ్ఞాన జ్యోతులను వెలిగించేవాడు గురువు. అలాంటి గురు స్వరూపానికి మూలం దత్తాత్రేయుడు. కలి యుగంలో మానవ జాతికి జ్ఞాన కాంతులను ప్రసరింప జేసేందుకు గురు రూపంలో దత్తాత్రేయుడు అవతరం చిన దినమే మార్గశిర పౌర్ణమి అనగా 'దత్త పౌర్ణిమ', అనసూయా, అత్రి మహాముని పుత్రునిగా జన్మించిన దత్తుని అవతారం మహిమాన్వితం. భగవంతుడే తనకు కుమారునిగా రావాలని అత్రి ముని తపమాచ రించి, తత్ఫలితంగా భగవంతుని ప్రసన్నం చేసుకోవడం జరిగింది. అదే తరుణంలో అనసూయ పాతి వ్రత్య మహాత్మ్యాన్ని లోకానికి చాటడానికి త్రిమూర్తులు భిక్షార్థులై అమె ఆశ్రమానికి విచ్చేస్తారు. వారిని పసి పాపలుగా మార్చి, తన స్తన్యములతో వారి కడుపులను నింపిన పరమ సాధ్వి అనసూయ. మాతఅ హఅదయానికి సంతసించి, ప్రసన్నులైన ముల్లో కాధిపతులు ఏమి వరం కావాలో కోరుకొమ్మని వరమీయడానికి సంసిద్ధులైన వేళ, త్రిమూర్తుల అంశతో తమకు పుత్రుని ప్రసాదించ మని కోరిన అనసూయ కోరిక తీర్చేందుకు త్రిమూర్తుల ఆత్మజుడైన దత్తుడు గురుమూర్తిగా, అవదూతగా అవతరించారు. జన్మ, కర్మ, గుణ, రూప, మాయ, నాశనాలు లేని సర్వాంతర్యామి యైన దత్తాత్రేయుని నవరాత్రి ఉత్సవ వేడుకలను క్షేత్రంలో ఏటా సాంప్రదాయ రీతిలో నిర్వహించడం సంప్రదాయంగా వస్తున్నది.

ఈనేపథ్యంలో, గోదావరి తీరంలో వెలసి, విదర్భ రాజుకు, దత్తాత్రేయ మహర్షి ధర్మమార్గాన్ని ఉపదేశించిన చారిత్రాత్మక స్థలంగా వాసి కెక్కిన శ్రీ దత్తా త్రేయ దేవాలయంలో ఘనంగా దత్త నవరాత్రి వేడుకలను సప్తమీ యుక్త నవంబర్ 30వ తేదీ బుధవారం నుండి డిసెంబర్ 7వ తేదీ బుధ వారం వరకు నిర్వహిస్తున్నారు. దేవాలయ వంశ పారంపర్య అర్చకులు ద్యారం మహదేవ్ శర్మ నేతఅత్వంలో శ్రీపాద్, నిరంజన్, మహేశ్, గురుప్రసాద్ శర్మ, ఆత్రేయ ప్రత్యేక అర్చనలు, పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. అలాగే శ్రీరామలింగేశ్వరాలయ ప్రాంగణాన రొట్టె శ్రీనివాస్ దంపతుల ప్రతిష్ఠిత మందిరాన ఏర్పాట్లు జరుగుతున్నాయి.

-ఆర్కె సంగనభట్ల
9440595494

దుర్బలమైన వాతావరణ మార్పులకు
మానవతా ప్రతిస్పందనలో సవాళ్లు

వాతావరణ మార్పుల వల్ల తీవ్రతరం అయిన వాతావరణ సంఘటనలు ఈ సంవత్సరం ప్రపంచంలోని ప్రతి భాగాన్ని అతలాకుతలం చేశాయి. సవాలుగా ఉన్న మానవతా పరిస్థితులను మరింత క్లిష్టతరం చేసింది. వాతావరణ మార్పు తీవ్రతరం కావడంతో, మానవతావాద సంస్థలు మరియు వాటి క్షేత్ర కార్యకలాపాలు సంఘర్షణ మరియు స్థానభ్రంశం డైనమిక్స్‌తో పాటు దాని విస్తఅత సామాజిక ప్రభావాలతో ఎలా సంకర్షణ చెందుతాయో బాగా అర్థం చేసుకోవాలి. ఈ జ్ఞానాన్ని అమలు చేయడానికి, వారికి వాతావరణం, వాతావరణం మరియు సహజ వనరులకు సంబంధించిన ఖచ్చితమైన మరియు సమయానుకూల సమాచారం కూడా అవసరం. మానవతా సంస్థలు మరియు సమాచార ప్రదాతల మధ్య దీర్ఘకాలిక భాగస్వామ్యాలు, అనేక ప్రయోజనాలను తీసుకురాగలవు.

వాతావరణ మార్పు సాయుధ పోరాటాన్ని కలిసినప్పుడు వాతావరణ మార్పుల వల్ల ఎక్కువగా ప్రభావితమవుతుందని భావిస్తున్న అనేక దేశాలు కూడా సాయుధ పోరాటాన్ని ఎదుర్కొంటున్నాయి. 2020లో, 21 క్రియాశీల ఐక్యరాజ్యసమితి శాంతి కార్యకలాపాలలో మొత్తం 10 అటువంటి దేశాలలో ఉన్నాయి.

వాతావరణ మార్పు యొక్క ప్రత్యక్ష ప్రభావాలు ఇతర సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ పరిస్థితులను సమ్మిళితం చేస్తాయి, ఇవి తరచుగా పెళుసుగా మరియు సంఘర్షణ-ప్రభావిత సందర్భాలను కలిగి ఉంటాయి. ఉదాహరణకు, ప్రత్యామ్నాయ పచ్చిక బయళ్ళు, ఆహారం మరియు నీటి వనరులు లేదా ఆదాయాన్ని సంపాదించే అవకాశాలను కనుగొనడానికి ప్రయాణించడం సురక్షితం కానందున, ఇటువంటి సందర్భాలలోని సంఘాలు తరచుగా వాతావరణ మార్పులకు తగ్గట్టుగా ఉండగలవు. ఇది సంఘర్షణకు దారి తీస్తుంది, ఉదాహరణకు, పెరిగిన వనరుల పోటీ, వలసలు మరియు హోస్ట్ కమ్యూనిటీలతో ఉద్రిక్తతలు, ప్రత్యామ్నాయ ఆదాయాలను అందించే సాయుధ సమూహాలచే రిక్రూట్‌మెంట్ లేదా వనరులకు ప్రాప్యతను నిరాకరిస్తున్నట్లు భావించే ఉన్నత వర్గాలపై ఫిర్యాదులు.

శీతోష్ణస్థితి-ప్రేరిత వలసలు స్థానిక పరిస్థితులు మరియు జనాభాలను మార్చడం ద్వారా పెళుసుగా ఉండే శాంతి నిర్మాణ ప్రక్రియలను కూడా అడ్డుకోవచ్చు. సోమాలియా లో పరిశోధనలో సాయుధ గ్రూపులు తమ పిల్లలను రిక్రూట్ చేయడాన్ని నిరోధించడానికి ప్రజలు శిబిరాలకు పారిపోవడమే కాకుండా, రిక్రూటర్లు కూడా ఉద్దేశపూర్వకంగా శిబిరాలను లక్ష్యంగా చేసుకుంటున్నారని కనుగొన్నారు.

వాతావరణ మార్పు మరియు మానవతా కార్యకలాపాలు

అనేక మానవతావాద కార్యకలాపాలు ఇప్పటికే వాతావరణ మార్పు మరియు సంఘర్షణతో ముడిపడి ఉన్న రెట్టింపు దుర్బలత్వాన్ని

ఎదుర్కొంటున్నాయి. ఉదాహరణకు, సంఘర్షణ కారణంగా స్థానభ్రంశం చెందిన వ్యక్తుల కోసం శిబిరాలు తరచుగా కేటాయించబడిన ప్రాంతాలు, అవి ఇప్పటికే నీటి వనరులకు తక్కువ లేదా సులభంగా యాక్సెస్ లేని లేదా వరదలకు గురయ్యే ప్రాంతాలలో ఉన్నాయి, ఈ రెండూ వాతావరణ తీవ్రతలకు మరింత హాని కలిగిస్తాయి. నీటి పాయింట్ల వద్ద రద్దీ మరియు స్థానభ్రంశం చెందిన ప్రజలు, హోస్ట్ కమ్యూనిటీలు మరియు పశువుల మధ్య అందుబాటులో ఉన్న నీటి కోసం పోటీ కూడా శిబిరాల్లో మరియు చుట్టుపక్కల ఉద్రిక్తతలను రేకెత్తిస్తుంది. హోస్ట్ కమ్యూనిటీలకు నీటిని అందించనందుకు మానవతా ఫీల్డ్ సిబ్బంది హింసకు కూడా గురయ్యారు. కరువు మరియు హీట్‌వేవ్‌ల సమయంలో లేదా వాతావరణ మార్పుల కారణంగా నీటి లభ్యతలో దీర్ఘకాలిక తగ్గింపుల వల్ల ఈ సమస్యలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది.

స్థానిక వాతావరణ మార్పు ప్రభావాలు మరియు సహజ వనరుల గురించి విశ్వసనీయ సమాచారం వారి కార్యకలాపాలలో మానవతావాద నటులకు మద్దతునిస్తుంది. నిజానికి, అంతర్జాతీయ రెడ్‌క్రాస్ మరియు ఇంటర్నేషనల్ కమిటీ ప్రారంభించిన మానవతావాద సంస్థల కోసం వాతావరణం మరియు పర్యావరణ చార్టర్ యొక్క నిబద్ధత 4లో 'వాతావరణ మరియు పర్యావరణ ప్రమాదాలను అర్థం చేసుకోవడం మరియు విశ్వసనీయ డేటా ఆధారంగా పరిష్కారాలను అభివఅద్ధి చేయడంలో మా సామర్థ్యాన్ని పెంచుకోవడం' అవసరం. మే 2021లో రెడ్‌క్రాస్ మరియు రెడ్ క్రెసెంట్ సొసైటీల సమాఖ్య మరియు ఇప్పటి వరకు 310 సంస్థలు సంతకం చేశాయి.

సమాచార ప్రాప్యత మరియు వినియోగాన్ని మెరుగుపరచగల మూడు నిర్దిష్ట ప్రాంతాలు ప్రత్యేకంగా నిలుస్తాయి:

ఎ నీటి లభ్యత మరియు వరద ప్రమాదంపై సమాచారం ఆకస్మిక ప్రణాళికలను రూపొందించడానికి లేదా శిబిరాల కోసం మరింత సరైన సైట్‌లను ఎంచుకోవడానికి కార్యకలాపాలకు సహాయపడుతుంది. అదే విధంగా, తుఫానులు మరియు వరదల గురించి ముందస్తు హెచ్చరిక క్యాంపులను సకాలంలో తరలించడానికి అనుమతిస్తుంది, అనేక మంది ప్రాణాలను రక్షించగలదు.

ఎ నీటి నాణ్యత, భూగర్భజలాల స్థాయిలు మరియు నదీ ప్రవాహాలపై డేటాను స్థానిక సంఘాలు మరియు అధికారులకు, అలాగే దాతలకు, మానవతా కార్యకలాపాలు 'హాని చేయవద్దు' అనే సూత్రానికి అనుగుణంగా జీవిస్తున్నాయని నిరూపించడానికి ఉపయోగించవచ్చు, ఇది విభేదాలను నివారించడంలో సహాయపడుతుంది. మానవతా కార్యకలాపాల యొక్క వనరుల ప్రభావం.

సామాజిక మరియు సంఘర్షణ డైనమిక్స్‌పై సమాచారంతో కలిపినప్పుడు వాతావరణ మార్పు మరియు విపరీత వాతావరణానికి హాని కలిగించే దీర్ఘకాలిక అంచనాలు, మానవతా కార్యకలాపాలు ఎప్పుడు మరియు ఎక్కడ ప్రభావితం కావచ్చు లేదా అవసరమవుతాయి మరియు ఈ కార్యకలాపాల కోసం నిధుల సమీకరణకు మద్దతు ఇవ్వగలవు.

సమాచార ఉత్పత్తిలో ఇటీవలి పరిణామాలు ఈ సమస్యలలో కొన్నింటిని అధిగమించగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి మరియు మానవతా నిర్ణయాలు మరియు కార్యకలాపాలకు మద్దతుగా అమూల్యమైన డేటాను అందించగలవు. ఉదాహరణకు, రిమోట్ సెన్సింగ్ మరియు గ్లోబల్ మోడలింగ్ స్థానిక నీటి లభ్యత మరియు వరద ప్రమాదాలపై డేటాను అందించగలవు. ఈ డేటా తరచుగా అప్‌డేట్ చేయబడుతుంది, సమీప నిజ-సమయ పరిస్థితి అప్‌డేట్‌లను అందిస్తుంది మరియు సమాచార ప్రదాతలు భవిష్యత్తు పరిస్థితుల గురించి నమ్మదగిన అంచనాలను కూడా అందించగలరు. మెరుగైన సమాచారంతో కూడిన నిర్ణయాలను అనుమతించడానికి ఇటువంటి డేటా స్థానికంగా అందుబాటులో ఉన్న సమాచారాన్ని పూర్తి చేస్తుంది. మరియు కంపెనీలు లేదా సంస్థలు డేటాను సేకరించడం మరియు విశ్లేషించడం సాధారణంగా సంఘర్షణ స్థానానికి కనెక్ట్ చేయబడనందున-మరియు డేటా తరచుగా అన్ని పార్టీలకు ఉచితంగా అందుబాటులో ఉంటుంది-పక్షపాతానికి తక్కువ ప్రమాదం ఉంది.

ఈ సమాచారాన్ని మానవతావాద సంస్థలు సద్వినియోగం చేసుకోవాలంటే, ఇది సంబంధితంగా మరియు ప్రాప్యత చేయదగినదిగా ఉండాలి మరియు సాధ్యమయ్యే చర్యలకు సంబంధించి అర్థం చేసుకోవాలి. ఇది సమాచారం యొక్క కంటెంట్ మరియు ఖచ్చితత్వానికి మాత్రమే కాకుండా, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, మొబైల్ అప్లికేషన్‌లు లేదా ఇమెయిల్ హెచ్చరికల ద్వారా ఎలా అందుబాటులో ఉంచబడుతుందనే దాని గురించి కూడా ఇది వర్తిస్తుంది.

భాగస్వామ్యాలు మధ్యవర్తిత్వ సంస్థలతో కూడా ఉండవచ్చు, ఇవి సమాచార ప్రదాతల పాత్ర ముగిసే చోట మరియు మానవతావాదుల పాత్ర మధ్య అంతరాలను తగ్గించగలవు. విపత్తు సంసిద్ధత మరియు ప్రతిస్పందన యొక్క నిర్దిష్ట సందర్భంలో-అవగాహన కోసం, ఉదాహరణకు, విపరీతమైన వాతావరణ సంఘటనలు ఎప్పుడు మరియు ఎక్కడ తాకవచ్చు, అవి ఇప్పటికే ఉన్న సంఘర్షణ డైనమిక్స్‌తో ఎలా సంకర్షణ చెందుతాయి, ఎక్కడికి తరలించాలి మరియు ఎంత మందికి సహాయం అవసరం కావచ్చు-ది సమాచారం యొక్క సమయస్ఫూర్తి ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

శీతోష్ణస్థితి మరియు ఇతర పర్యావరణ కారకాలు సంఘర్షణ ప్రమాదాలను పెంచుతాయి మరియు ప్రస్తుత లేదా ఇటీవలి సంఘర్షణ యొక్క ప్రభావాలు వాతావరణ-సంబంధిత ప్రమాదాలకు ప్రజల దుర్బలత్వాన్ని పెంచుతాయి. ఈ ప్రమాదాలను నిర్వహించడానికి, మానవతావాద నటులు స్థానిక సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ గతిశీలతపై సమాచారంతో పాటు వాతావరణ మరియు పర్యావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలి. ఈ కారకాలన్నీ ఎలా సంకర్షణ చెందుతాయో అర్థం చేసుకోవడం ఇప్పటికీ ఖచ్చితమైన శాస్త్రం మరియు ఈ రంగంలో స్థానిక సందర్భోచిత జ్ఞానం మరియు అనుభవంపై ఆధారపడి ఉంటుంది. ఇది ముఖ్యమైన దశలు చేయబడిన ప్రాంతం, కానీ ఇంకా అభివఅద్ధి చెందుతోంది. ఏది ఏమైనప్పటికీ, విశ్వసనీయమైన, సమయానుకూల వాతావరణ మరియు ఇతర పర్యావరణ డేటాకు ప్రాప్యత కలిగి ఉండటం వలన పనిని మరింత సులభతరం చేయవచ్చు.

ప్రజా జీవితం నుండి తప్పుకుంటా

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల నవంబర్ 29 (ప్రజామంటలు): రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 24 గంటలు రాష్ట్రంలో ఉచిత విద్యుత్తు ఇస్తున్నట్లు పలుమార్లు అనడం సరి కాదని జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... వైయస్సార్ టిపి అధ్యక్షురాలు షర్మిలపై భౌతిక దాడిని ఆయన ఖండించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఉచిత విద్యుత్తు 24 గంటలు ఇచ్చినట్లు చూపిస్తే తాను ప్రజా జీవితం నుండి తప్పుకోవడమే కాకుండా ముఖ్యమంత్రికి పాలాభిషేకం చేస్తానని హాట్ హాట్ గా సవాల్ విసిరారు. రైతాంగం ఇబ్బందుల్లో ఉందని ఆయన గుర్తు చేశారు. మార్కెట్ సెంటర్లు మాయమయ్యాయని, రైతు రుణాలపై వడ్డీ రాయితీ కనుమరుగైందని, విత్తన రాయితీ కనబడకుండా పోయిందని ఆయన ఎద్దేవా చేశారు. రైతాంగానికి ఆత్మస్థైర్యం కల్పించిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని గుర్తు చేశారు. సైద్ధాంతికంగా ఎవరినైనా విమర్శించ వచ్చని ఒకవేళ విమర్శ సహితుకంగా లేనట్లయితే చట్టబద్ధంగా, న్యాయపరంగా చర్యలు చేపట్టాలని తప్ప హింసకు పాల్పడరాదని షర్మిలపై జరిగిన దాడిని ఖండించారు. వైయస్సార్ విగ్రహం ధ్వంసం చేయడం పిరికి చర్య అని అన్నారు. విమర్శకు ప్రతి విమర్శ చేయాలని తప్ప చౌకబారు రాజకీయాలు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయరాదని హితవు పలికారు.

నివాసయోగ్యమైన ఉత్తమ నగరంగా హైదరాబాద్

హైదరాబాద్ను ఎకో ఫ్రెండ్లీ నగరంగా తీర్చి దిద్దుతున్నాం

రీ ప్లానెట్ ఇనిషియేటివ్ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్

హైదరాబాద్,నవంబర్29(ప్రజామంటలు): దేశంలోనే అత్యంత నివాసయోగ్యమైన ఉత్తమ నగరంగా హైదరాబాద్ ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. విశ్వనగరం హైదరాబాద్కు ఎన్నో అంతర్జాతీయ అవార్డులు, గుర్తింపు దక్కాయని తెలిపారు. ప్రపంచంలోనే నెంబర్ వన్ ఎకో ఫ్రెండ్లీ నగరంగా హైదరాబాద్ను తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్లో నిర్వహిం చిన రీ ప్లానెట్ ఇనిషియేటివ్ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. గత 5 వేల సంవత్సరాల్లో జరిగిన నగరీకరణ రాబోయే 50 ఏండ్లలో జరుగుతుందన్నారు. నగరీకరణతో పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. దేశంలో పట్టణీకరణ వేగంగా జరుగుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందు వరుసలో ఉందన్నారు. హైదరాబాద్లో రోజు 6 వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు సేకరిస్తున్నామని తెలిపారు. వ్యర్థాలతో కరెంట్ ఉత్పత్తి చేసేందుకు విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 142 మున్సిపాలిటీల్లో ఎఫ్ఎస్డీపీ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. తెలంగాణకు జీడీపీ 45 శాతంపైగా అర్బన్ సిటీ నుండి వస్తుందన్నారు. హైదరాబాద్ బెస్ట్ సిటీ ఇన్ ఇండియా అని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రీనర్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. వాతావరణంలో మార్పుల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ మధ్య కాలంలో క్లౌడ్ బరెస్ట్ అయ్యి ఒకే చోట భారీ వర్షపాతం నమోదవుతుందని గుర్తు చేశారు. డ్రై వేస్ట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. అన్ని మున్సిపాలిటీల్లో సివరేజ్ ఎలాంట్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. దోమకొండ పోర్ట్, కులీకుతుబ్ షా పోర్టు యునెస్కో గుర్తింపు పొందిందని తెలిపారు. తెలంగాణలో 118 పురాతన కట్టడాలు పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. దేశంలో పట్టణీకరణ జరుగుతున్న నగరాల్లో తెలంగాణ రాష్ట్రం ముందుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

దేశంలో ఉగ్రవాదులు రక్తంతో హోళీ అడేవారు

మోడీ ప్రధాని అయ్యకనే వారి ఆట కట్టించాం

గుజరాత్ ప్రచారంలో అమిత్ షా విమర్శలు

చివరి రోజు పలువురు నేతల ప్రచారం

గాంధీనగర్,నవంబర్29(ప్రజామంటలు): నరేంద్ర మోడీ ప్రధాని కాకముందు. దేశ మంతా ఉగ్రవాదులు రక్తంతో హోలీ ఆడేవారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. బీజేపీ పాలనలో కఠినమైన నిబంధనలతో దేశంలో ఉగ్రవాదాన్ని అంతం చేశామన్నారు. గుజరాత్లోని మెహ్సానా జిల్లాలో ఎన్నికల బహిరంగ సభలో పాల్గొన్న షా.. కాంగ్రెస్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ తో కలిసి మేధా పాట్కర్ నడవడంపై అమిత్ షా అభ్యంతరం వ్యక్తం చేశారు. నర్మాదా డ్యామ్ ప్రాజెక్టు 20 ఏండ్లు నిలిపి వేసిన వ్యక్తి మేధా పాట్కర్ అని ఆరోపించారు. గుజరాత్లో మతపరమైన అల్లర్లకు పాల్పడే దమ్ము ఎవరికీ లేదన్నారు. చారిత్రాత్మక సోమ నాథ్ ఆలయం అనేకసార్లు పునరుద్ధరించామన్నారు. ఓ వర్గం ఓట్ల కోసం సాంస్కృతిక, మతపరమైన ప్రదేశాలను కాంగ్రెస్ ఎప్పుడూ పునరుద్ధరించలేదని షా ఆరోపించారు. ఇదిలావుంటే ఎన్నికల ప్రచారానికి చివరి రోజు కావడంతో బిజెపి ప్రచారాన్ని ఉధృతం చేసింది. పేదల ఆరోగ్యంపై తమ ప్రభుత్వానికి ప్రత్యేకమైన శ్రద్ధ ఉందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. గుజరాత్ దాహోద్ లో నిర్వహించిన ఎన్నికల బహిరంగసభలో ఆయన పాల్గొని మాట్లాడారు.. 50 కోట్ల మందికి 5 లక్షల రూపాయల ఆరోగ్య రక్షణ కల్పిస్తున్నామన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే కాంగ్రెస్, ఆమ్ ఆద్మీపార్టీకి గుజరాత్ గుర్తొస్తుందన్నారు. బీజేపీ పాలనలో విద్య, వైద్యం పేదలకు ఉచితంగా లభిస్తున్నాయన్నారు. మరోవైపు వడోదర బహిరంగ సభలో యూపీ ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. ఆ తర్వాత గోద్రాలో రోడ్ షో నిర్వహించారు. చివరిరోజు ఎన్నికల ప్రచారం కావడంతో మొత్తం 11మంది ముఖ్యనేతలు రోడ్ షోలు, బహిరంగసభల్లో పాల్గొన్నారు.

ఆయనేమైనా రావణాసురుడా..

వంద తలకాయలు ఉన్నాయా..?

ఇంకెన్నాళ్లు మోడీ మొహం చూసి ఓటేస్తారు

గుజరాత్ ప్రచారంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శలు

ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి నేతలు

అహ్మదాబాద్,నవంబర్29(ప్రజామంటలు): ప్రధాని మోడీని రావణుడితో పోలుస్తూ.. ఆయనకేమైనా వంద తలలున్నాయా అంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ తన విధులను మరిచిపోయి ప్రచారానికి ప్రాముఖ్యతనిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికలు ఏవైనా తన గురించే మాట్లాడుతున్నారని అన్నారు. ఎప్పుడూ తన గురించే మాట్లాడుకుంటున్నారు.. ఆయన పేరుతో ఓట్లు అడుగుతున్నారు. ఎన్నిసార్లు ప్రధాని మోడీ ముఖం చూడాలి.. ఆయనకు రావణుడిలా 100 తలలు ఉన్నాయా..? అంటూ ఖర్గే ప్రశ్నించారు. మున్సిపాలిటీ ఎన్నికలు అయినా.. కార్పొరేషన్ ఎన్నికలు అయినా.. లోక్సభ, పార్లమెంటు ఎన్నికలు అయినా సరే.. మోడీ పేరుతో ఓట్లు అడగడం నేను చూస్తూనే ఉన్నాను.. అభ్యర్థి పేరుతో ఓట్లు అడగండి.. మోడీ వచ్చి మున్సిపాలిటీకి పనిచేస్తారా? మీకు అవసరమైన సమయంలో మోడీ మీకు సహాయం చేస్తారా..? అంటూ ప్రజలను ప్రశ్నించారు. ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బిజెపి పార్టీ విరుచుకుపడుతోంది. ఖర్గే 'గుజరాత్ పుత్రుడిని అవమానిస్తున్నారు' అంటూ బిజెపి ఆరోపించింది. ఈ వ్యాఖ్యలపై బిజెపి ఐటి సెల్ చీఫ్ అమిత్ మాల్వియా స్పందించారు. గుజరాత్ ఎన్నికల్లో బిజెపిని తట్టుకోలేకే కాంగ్రెస్ అధ్యక్షుడు ఇలాంటి నియంత్రణ లేని వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. 'మౌత్ కా సౌదాగర్, రావణ్ అంటూ ప్రధాని మోడీని కాంగ్రెస్ పార్టీ అవమానిస్తూనే ఉందని అన్నారు. గుజరాత్లో మంగళవారంతో ప్రచారం ముగిసింది. ప్రధాని నరేంద్ర మోడీని రావణాసురుడితో పోలుస్తూ కాంగ్రెస్ ఖర్గే అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు గుజరాత్ రాజకీయాలను ఒక్కసారిగా వేడెక్కించాయి. ఆయన వ్యాఖ్యలను కమలనాథులు తప్పుబట్టారు. గుజరాత్ పుత్రుడిని కాంగ్రెస్ అవమానిస్తోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అహ్మదాబాద్లో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు.గుజరాత్ ఎన్నికల వేడిని తట్టుకోలేకనే కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే మాటతూలారని, ప్రధాన మంత్రిని రావణునితో పోల్చారని అమిత్ మాలవీయ ట్వీట్లో ఖండించారు. ఖర్గే మాట్లాడిన వీడియోను కూడా షేర్ చేశారు. 'మౌత్ కా సౌదాగర్' నుంచి 'రావణ్' వరకూ కాంగ్రెస్ అనేక సార్లు విమర్శలు చేస్తూ గుజరాత్ను, గుజరాత్ పుత్రుడిని పదేపదే అవమానిస్తోందని అన్నారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు డిసెంబర్ 1,5 తేదీల్లో జరగనున్నాయి. డిసెంబర్ 8న ఫలితాలు వెలువడతాయి.

ఐదేళ్లు పూర్తి చేసుకున్న మెట్రో

మెట్రోలో 31 కోట్ల మంది ప్రయాణం

హైదరాబాద్,నవంబర్29(ప్రజామంటలు): హైదరాబాద్ నగరంలో మెట్రో రైలు ప్రారంభమైన ఐదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా అమీర్పేట మెట్రో స్టేషన్లో మెట్రో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, ఎల్ అండ్ టీ ఎండీ కేవీబీ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ.. 2017, నవంబర్ 29న మెట్రో రైలు అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. మెట్రో రైలు ప్రారంభించిన తొలి రోజే 2 లక్షల మంది ప్రయాణించారని గుర్తు చేశారు. ప్రస్తుతం మెట్రోలో ప్రతి రోజు 4.40 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఐదేండ్లలో మెట్రోలో 31 కోట్ల మంది ప్రయాణించారని తెలిపారు. త్వరలోనే మెట్రో రెండో దశ పనులకు సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేస్తారని వెల్లడించారు. రాయదుర్గం- ఎయిర్పోర్టు పనులకు డిసెంబర్ 9న శంకుస్థాపన చేయనున్నారు సీఎం కేసీఆర్.

స్కూళ్లు తెరిచేలోగా

యూనిఫామ్ రెడీ

అధికారులకు ముందే ఆదేశించిన మంత్రి సబిత

హైదరాబాద్,నవంబర్29(ప్రజామంటలు): ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థులకు రానున్న విద్యా సంవత్సరం నుంచి పాఠశాలల పునః ప్రారంభ సమయంలోనే ఏకరూప దుస్తులను అందజేసేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఏకరూప దుస్తులను ధరించి తరగతులకు హాజరైతే

వారిలో క్రమశిక్షణ ఏర్పడుతుందని పేర్కొన్నారు. పాఠశాల విద్య సంచాలకులు కార్యాలయంలో ఏక రూప దుస్తుల పంపిణీ, మన ఊరు - మన బడి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రానున్న విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి 25 లక్షల మంది విద్యార్థులకు 121 కోట్ల రూపాయలతో ఏకరూప దుస్తులను రూపొందించాలని ఆదేశించారు. విద్యార్థులందరూ ఒకే రకమైన దుస్తులు ధరించడం ద్వారా వారి మధ్య తారతమ్యాలు, ఎలాంటి కల్మషాలకు తావు లేకుండా ఉండే అవకాశం కలుగుతుందని మంత్రి తెలిపారు. వచ్చే సంవత్సరం ఏప్రిల్ నాటికి విద్యార్థులకు పంపిణీ చేసేందుకు జిల్లా స్థాయిలో సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. మన ఊరు - మన బడి కార్యక్రమంలో మొదటి దశలో చేపట్టిన 1200 పాఠశాలల్లో నిర్మాణ పనులు పూర్తయ్యాయని మంత్రి స్పష్టం చేశారు. వీటిలో సీసీ కెమెరాలు, ఫర్నీచర్, ఉన్నత పాఠశాలల్లో క్రీడా మైదానాలను డిసెంబర్ 15 నాటికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మిగతా పాఠశాలల్లో కూడా పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య సంచాలకులు శ్రీ దేవసేన తదితరులు పాల్గొన్నారు.

ఖర్గేతో తెలంగాణ సీనియర్ల భేటీ

కాంగ్రెస్లో విభేదాలు లేవన్న షబ్బీర్ : భేదాభిప్రాయాలు ఉన్నాయన్న పొన్నం

న్యూఢిల్లీ,నవంబర్29(ప్రజామంటలు): తెలంగాణ కాంగ్రెస్ సీనియర్లలో అసంతృప్తి లేదని మాజీమంత్రి షబ్బీర్ అలీ తెలిపారు. తాను 1989 లోనే మంత్రిగా పనిచేశానని..తనకంటే సీనియర్ పార్టీలో ఎవరూ లేరన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఉత్తమ్ కుమార్ రెడ్డి, షబ్బీర్ అలీ, పొన్నం ప్రభాకర్, భట్టి విక్రమార్క మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణలో రాజకీయాలు, పార్టీ పరిస్థితిని వివరించారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని ఆ పార్టీ సీనియర్ నేత షబ్బీర్ అలీ చెప్పారు. అయితే టీ- కాంగ్రెస్ నేతల్లో భేదాభిప్రాయాలు ఉన్నాయని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఖర్గేకు వివరించారు. అందుకు కారణమైన పరిస్థితులపై పార్టీ అధినేతకు వివరించామని తెలిపారు. ఒకనాటి హైదరాబాద్ రాష్ట్రం ప్రాంతానికి చెందిన మల్లికార్జున ఖర్గేకు తెలంగాణ రాష్ట్ర రాజకీయాలపై మాకంటే ఎక్కువ ఆయనకే అవగాహన ఉందన్నారు. పార్టీ ఐక్యత కోసం ఏం చేస్తే బాగుంటుంది అన్న అంశాలపై చర్చించామన్నారు. నాయకత్వం ఏదైనా మాట్లాడితే అందరూ ఐకమత్యంతో అదే మాట మీద ఉండాలన్నారు. నేతలంతా ఐక్యంగా ఉంటే కాంగ్రెస్ కు మళ్లీ పూర్వవైభవం వస్తుందన్నారు.

ఉద్యోగ నియామకాల పక్రియపై

సిఎస్ సమీక్ష

మరో 16,940 పోస్టులకు మూడు రోజుల్లో అనుమతులు

జలవనరుల శాఖలో 57 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

హైదరాబాద్,నవంబర్29(ప్రజామంటలు): రాష్ట్రంలో ఉద్యోగ నియామకాల పక్రియపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఉద్యోగ ఖాళీలు, భర్తీలపై వివిధ శాఖల ఉన్నతాధికారులు, టీఎస్పీఎస్సీ చైర్మన్తో సీఎస్ సమీక్షించారు. ఇప్పటి వరకు 60,929 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని సీఎస్ తెలిపారు. మరో 16,940 పోస్టులకు మూడు రోజుల్లో అనుమతులు వస్తాయన్నారు. ఉద్యోగాల నియామక పక్రియ వేగంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. అధికారులు గడువులు నిర్దేశిరచుకొని పని చేయాలని సూచించారు. వచ్చే నెలలో నోటిఫికేషన్లు ఇచ్చేలా వివరాలు అందించాలని ఆయా శాఖల ఉన్నతాధికారులను సీఎస్ ఆదేశించారు. ఇదిలావుంటే తెలంగాణలో కొలువుల జాతర కొనసాగుతూనే ఉంది.

ఇప్పటికే వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు వెలువడిన సంగతి తెలిసిందే. ఆయా ఉద్యోగాల భర్తీకి పక్రియ కొనసాగుతోంది. తాజాగా తెలంగాణ భూగర్భ జలవనరుల శాఖలో 57 ఉద్యో గాల భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది. 32 గెజిటెడ్, 25 నాన్ గెజిటెడ్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు టీఎస్పీఎస్సీ ప్రకటించింది. ఈ ఉద్యోగాల భర్తీకి సంబంధించి డిసెంబర్ 6 నుంచి 27వ తేదీ వరకు అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్లైన్లో దరఖాస్తులను స్వీకరించనుంది. తదితర వివరాల కోసం వెబ్సైట్ను సంప్రదించొచ్చు.

మూడు ఇరిగేషన్

ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్

టీఏసీ మీటింగ్లో అధికారుల నిర్ణయం

హైదరాబాద్,నవంబర్29(ప్రజామంటలు): తెలంగాణకు చెందిన మూడు ఇరిగేషన్ ప్రాజెక్టులకు టెక్నికల్ అడ్వైజరీ కమిటీ టీఏసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వీటిలో ముక్తేశ్వర- చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకం (భూపాలపల్లి జిల్లా), ఛనాక కొరాట బ్యారేజీ (ఆదిలాబాద్ జిల్లా), చౌటుపల్లి హనుమంత రెడ్డి ఎత్తిపోతల పథకం (నిజామాబాద్ జిల్లా)లు ఉన్నాయి. ఢిల్లీలోని శ్రమ్ శక్తి భవన్ లో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ సెక్రెటరీ పంకజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన టీఏసీ మీటింగ్ లో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఈ మీటింగ్ లో జలశక్తి మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రెటరీ దేబ ముఖర్జీ, కేంద్ర జలసంఘం ఛైర్మన్ ఆర్.కె గుప్తా, సభ్యులు చంద్రశేఖర అయ్యర్, రుష్వీందర్ వోర, కేంద్ర జలసంఘం చీఫ్ ఇంజనీర్లు పైథాంకర్, బీపీ పాండే, వివిధ విభాగాల డైరెక్టర్లు, ఆర్థిక, వ్యవసాయ, ఇంధన మంత్రిత్వ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు. వీరితో పాటు తెలంగాణ నుంచి ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రజత్ కుమార్, ఇంజనీర్ ఇన్ చీఫ్ లు సీ. మురళీధర్, ఎన్. వెంకటేశ్వర్లు (రామగుండం), చీఫ్ ఇంజనీర్లు శ్రీనివాస్ (ఆదిలాబాద్), మధుసూధన్ (నిజామాబాద్), సీఎంఓ ఎస్ డి శ్రీధర్ రావు దేశ్ పాండే హాజరయ్యారు.

అసెంబ్లీ రద్దు చేస్తే షాక్ తప్పదు

తక్షణమే రాష్ట్రపతి పాలన వస్తుందన్న అర్వింద్

నిజామాబాద్ సభలో ధర్మపురి కామెంట్స్

నిజామాబాద్,నవంబర్29(ప్రజామంటలు): ముఖ్య మంత్రి కేసీఆర్ అసెంబ్లీని రద్దు చేసిన క్షణమే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన వస్తుందని నిజామాబాద్ బీజేపీ ఎంపీ అర్వింద్ అన్నారు. ముందస్తు ఎన్నికలకు వెళ్లే ఆలోచనలు ఉన్నట్లు వస్తున్న వార్తలపై అర్వింద్ స్పందించారు. గతంలో ముందస్తు ఎన్నికలకు వెళ్లినట్లుగా ఇప్పుడు పరిస్థితులు లేవని, అసెంబ్లీని రద్దు చేసిన మరుక్షణం రాష్ట్రపతి పాలన విధించడం ఖాయమన్నారు. రైతుల కోసం రూ.20,164 కోట్లు బ్జడెట్ లో పెడితే..కేవలం ఒక వెయ్యి150 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని అన్నారు. ఉపాధి హామీ పథకంలో పేదలకు ఇచ్చే డబ్బులో కూడా టీఆర్ఎస్ నేతలు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. నిజాలు మాట్లాడితే తనపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. పేరుకు రైతుబంధు ఇస్తూ మిగతా స్కీములను తొలగిస్తున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఎంపీ అర్వింద్ చెప్పారు. ఎన్నికల్లో తనపై పోటీ చేసే వాళ్లు ఒక్కో ఓటుకు10 వేలు పంచేలా చేస్తానని అన్నారు. నిరుపేదల పైసలు తిన్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని బేగంపేటలో నిర్వహించిన సభలో ప్రధాని నరేంద్ర మోడీ అన్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో కమిషనర్ నుంచి కానిస్టేబుల్ వరకూ విధుల్లో ఒత్తిడితో పని చేస్తున్నారని ఆరోపించారు. కొందరు అధికారులు టీఆర్ఎస్ కార్యకర్తల మాదిరిగా పని చేస్తున్నారని చెప్పారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని అన్ని స్థానాల్లోనూ బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. భీంగల్ పట్టణంలో బీజేపీ పాదయాత్ర ముగింపు సభ నిర్వహించింది.

బిజెపి నేత ఏలేటి మల్లికార్జున రెడ్డి చేపట్టిన పాదయాత్ర ముగింపు సభలో అర్వింద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నిజామా బాద్ ఎంపీ అర్వింద్, మాజీ ఎమ్మెల్యే అన్నపూర్ణమ్మ, బీజేపీ సీనియర్ నేతలు పాల్గొన్నారు.

పంజా విసురుతున్న చలిపులి

క్రమంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్,నవంబరు 29(ప్రజామంటలు): చలిపులి పంజా విసురుతోంది. క్రమంగా ఉష్ణోగ్రతలు తగ్గుతూ వస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా చలితీవ్రత కొనసాగుతున్నది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు అంతకంతకూ పడిపోతున్నాయి. సాధారణంకంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో చలితీవ్రత క్రమంగా పెరుగుతున్నది. పలు ప్రాంతాల్లో సాయంత్రం నుంచి మంచు దుప్పటి కమ్మేస్తుంది. చలితీవ్ర పెరుగు తుండడంతో ఇండ్లలోనుంచి జనం బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ఉదయం పూట పొగమంచుతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 8 దాటినా దట్టంగా కమ్ముకున్న మంచుదుప్పటి వీడడం లేదు. ఎదురుగా వస్తున్న వెహికిల్స్ కనిపించకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. నగరంలోనూ ఉదయం మంఉ కప్పుకుంటోంది. రాష్ట్రంలో అత్యల్పంగా కుమ్రంభీం జిల్లాలో 8.3 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సిర్పూర్(యూ)లో 8.3 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని టీఎస్ డీపీఎస్ తెలిపింది.తిర్యాని 9.3, వాంకిడిలో 9.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండలో 9.7, బేల (ఆదిలాబాద్) 9.7, భోరజ్ (ఆదిలాబాద్) ర్యాలీ (మంచిర్యాల)లో 10, పొచ్చెర (ఆదిలాబాద్) 10.1, నీల్వాయి (మంచిర్యాల) 10.2, ధూల్మిట్ట (సిద్ధిపేట) 10.3, పెంబి (నిర్మల్) 10.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జడ్పీటీసీ గీకురు రవీందర్

చిగురుమామిడి నవంబర్ 29 (ప్రజామంటలు): చిగురుమామిడి మండల కేంద్రములో వరి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ సందర్శించారు. మండలంలోని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణపై

వ్యవసాయాధికారితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులు మాట్లాడుతూ మండలములో 20 కేంద్రాలలో కొనుగోలు సజావుగా సాగుతుందన్నారు. నిర్వాహకులు కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకుంటారు. మండలం లోని అన్ని కేంద్రాలు కలిపి ఇప్పటి వరకు రూ. 1.71 లక్షల క్వింటాళ్ల ధాన్యం సేకరించారు. రైతులకు కొనుగోళ్ల డబ్బులు సకాలములో వారి ఖాతాల్లో జమ అవుతున్నాయన్నారు. ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ కృషి వల్ల గోదావరి జలాలతో గత 3 సంవత్సరాల నుండి వరి అధిక దిగుబడితో రైతులు హర్షం వెలుబుచ్చుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమములో ఐకెపి ఎపిఎం సంపత్, సీసీ సత్యనారాయణ, మాజీ సింగిల్ విండో చైర్మెన్ పణ్యాల ప్రభాకర్ రెడ్డి, ఏఈఓ ఫరీద్, నిర్వాహకులు అనంత లక్ష్మి, మంజుల మరియు రైతులు పాల్గొన్నారు.

స్కందగిరిలో ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి

ఆలయ సందర్శనకు పోటెత్తిన భక్తజనం

స్వామివారి దర్శనానికి గంటల పాటు భక్తుల క్యూ

సికింద్రాబాద్ నవంబర్ 29 (ప్రజామంటలు): పద్మారావునగర్ లోని శ్రీస్కందగిరి సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో మంగళవారం సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా భక్తజనం పోటెత్తారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వేలాది మంది భక్తులు వివిద ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులతో ఆలయ పరిసరాలు

కిక్కిరిసిపోయాయి. స్వామివారి దర్శనానికి భక్తులు గంటల తరబడిగా క్యూలైన్ లో నిల్చుండాల్సి వచ్చింది. సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా ఆలయంలో వేకువజాము నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మహాన్యాస పూర్వక సంకల్పం, రుద్రాభిషేకం, హెూమం నిర్వహించిన వేదపండితులు సుబ్రహ్మణ్య స్వామికి క్షీరాభిషేకం చేశారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఆలయ పరిసరాల్లోని ప్రధాన దారులన్నీ పూర్తిగా జామ్ కావడతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. ఆలయ ఉత్సవాల సమయాల్లో ట్రాఫిక్ నియంత్రణకు ఆలయ నిర్వాహకులు, ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉండేదని స్థానికులు పేర్కొన్నారు.

ఎల్కతుర్తి బంజరు భూములో

ఎర్ర జెండాలు పాతిన మహిళలు

ఎల్కతుర్తి నవంబర్ 29 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండలం లోని సర్వే నెంబర్ 774 గల భూమిని ఇళ్ల స్థలాలకు నిరుపేదలకు పంచాలని మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఎల్కతుర్తి లోని నిరుపేద మహిళలు ఉద్దేశించి ఎవరైతే ఇల్లు

లేని వారు ఉన్నారో వారందరికీ ఈ భూమిలో ఇండ్ల పట్టాలు ఇప్పిస్తానని చాడ వెంకటరెడ్డి 87 ఎకరాల 24 గంటల భూమిని పంచాలని నిర్ణయించారు కొన్ని సంవత్సరాల నుండి ఇంత పెద్ద మొత్తంలో భూమిని స్వాహా చేసిన సంగతి తెలిసినదే ఇందుమూలముగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగినదని చాడ వెంకటరెడ్డి జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మండల కార్యదర్శి ఊట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, యాళ్ల భాస్కర్ రెడ్డి, వెంకటరమణ, రాజకుమార్, మాటూరి రాజమౌళి, రాజేందర్ బాబు చంద్రమౌళి, రాజ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

జనగామ మున్సిపల్ కౌన్సిలర్లు అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ ని మంగళవారం సన్మానిస్తున్న కౌన్సిలర్లు

నియోజకవర్గంలో గెల్లు సుడిగాలి పర్యటన

పలు కుటుంబాల పరామర్శ

సర్పంచ్ లతో ప్రత్యేక సమావేశం

జమ్మికుంట నవంబర్ 29 (ప్రజామంటలు): గత పదిహేను రోజులుగా నియోజకవర్గంలో ఎం ఎల్ సి పాడి కౌశిక్ రెడ్డి పార్టీ కార్యకర్తలతో వరుస సమావేశాలు పెట్టి 2023లో టికెట్ నాదే కాబట్టి మీరంత నాకు సపోర్ట్ చెయ్యండి అంటు నాయకులతో మాట్లాడిన క్రమంలో అందరూ ఆశ్చర్యంకు గురి అయ్యారు. ఇన్ని రోజులు కొద్దిగా సైలెన్స్ గా ఉన్న గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఇప్పుడు దుకుడు పెంచాడు, నియోజకవర్గం లోని ఇల్లందకుంట, వీణవంక, కమలాపూర్, హుజురాబాద్, జమ్మికుంట మండలాల్లో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను పరామర్శించిన అనంతరం ఇల్లందకుంట మండలంలో సర్పంచ్ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం ఇప్పుడు హాట్ టాపిక్ గా చర్చ నడుస్తుంది. ఏది ఏమైనప్పటికి నియోజకవర్గం లో సీనియర్ నాయకుల మద్దతు గెల్లు కు ఉండటం గర్వ కారణం, అలాగే భవిష్యత్తు లో అందరిని కలుపుకు పోయే మనస్తత్వం గెల్లు సొంతం, అలాగే ఉద్యమ కారుడిగా గుర్తింపు, ఇదివరకు జరిగిన ఎన్నికల్లో ఓడి పోయిన సానుభూతి ప్రజల్లో వుంది, అలాగే ఓడినప్పటికి నిత్యం నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటున్నాడు, పైగా సామాన్య కుటుంబం నుండి వచ్చిన నాయకుడు కాబట్టి సామాన్య ప్రజల సమస్యలు తెలిసిన వ్యక్తి, ఇవన్నీ ప్లస్ పాయింట్స్ గెల్లు కు వున్నాయి, కౌసిక్ రెడ్డి నియోజకవర్గం లో దూకుడు పెంచినప్పటికి అది కాస్త ఇబ్బందులు తెచ్చి పెట్టి నట్టు నాయకుల గుస గుసగుసలు, ఏది ఏమైనప్పటికి ప్రజా మద్దత్తు ఉన్న నాయకులకు టికెట్ ఇస్తే లాభం చేకూరే అవకాశం ఉంటుంది.

సర్పంచ్ లతో గెల్లు ప్రత్యేక సమావేశం

ఇల్లందకుంట మండలం బుజునూర్ గ్రామం లో గెల్లు సర్పంచ్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించాడు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనతడుపుల సర్పంచ్ కంది దిలీప్

రెడ్డి , శ్రీరాములపల్లి సర్పంచ్ తిప్పరబోయిన మొగిలి, బూజునూర్ సర్పంచ్ సరిగమల అరుణ-సదానందం, మల్లన్నపల్లె సర్పంచ్ మహేందర్, కనగర్తి సర్పంచ్ మట్ట రజిత-వాసుదేవ రెడ్డి , చిన్నకోమటిపల్లి సర్పంచ్ నాగయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి, ఇల్లంతకుంట మాజీ సర్పంచ్ పెద్ది కుమార్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, తుమ్మేటి సమ్మిరెడ్డి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ టంగుటూరు రాజ్ కుమార్, టిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు మరిగిద్దె రాజు, పర్లపెల్లి నాగరాజు, అన్నం ప్రవీణ్, కరింగుల రాజేందర్, స్వరాజ్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు

అంబరాన్ని తాకిన స్వామి శరణు ఘోషలు

ధర్మపురి నవంబర్ 29 (ప్రజామంటలు): దక్షిణ కాశీగా, హరిహర క్షేత్రంగా పేరొందిన గోదావరీ తీరస్థ ధర్మపురి పుణ్య క్షేత్రంలో జాతీయ రహ దారికి పక్కన భీమనాతి మంగ, అశోక్ దంపతులు దాతలుగా, ధారాదత్తం గావించిన స్థలంలో అయ్యప్ప భక్తుల సంకల్ప బలంతో, దశాబ్ద కాలం

క్రితం నవంబర్ మాసంలో నూతనంగా రూపు దిద్దుకున్న అయ్యప్ప స్వామి ఆలయంలో, అయ్యప్ప స్వామి, శ్రీగణపతి, శ్రీసుబ్రహ్మణ్య స్వామి, మాలికా పురోత్తమ మాంజామాత సహిత ఆలయంలో మంగళ వారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జల యాత్రలో భాగంగా గోదావరి నదిలో వారుణోపనిషత్తు యుక్తంగా అభిషేకాదులు నిర్వహించి, పంచలోహ ఉత్సవ విగ్ర హాలను అభిషేకించి, చేత గైకొని, ఊరేగింపుగా అయ్యప్ప ఆలయానికి చేరుకున్నారు. గురుస్వామి పెండ్యాల బాలకృష్ణ శర్మ, కషోజ్జల రాజేశ్ శర్మ, పాలేపు రాజన్నశర్మ, గుండి అశ్విన్ కుమార్, దేవల్ల సాయి తదితర యాజ్నికులు, గురు స్వాములు, అయ్యప్ప స్వాములు, దీక్షాపరులు, మండల ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హరిహర క్షేత్రంలో అంబర చుంబిత భక్తి పారవశ్యం. నిత్య భక్తజన సందడితో అలరారుతున్న ధర్మపురి క్షేత్రం, మంగళ వారం అపర వైకుంఠపురియై అలరారింది. క్షేత్రంలో అయ్యప్ప స్వామి సహిత శ్రీగణపతి, శ్రీ సుబ్రహ్మణ్య మూర్తి, మాలికా పురోత్తమ మంజామాత సహిత నూతన నిర్మిత ఆలయంలో పదహారవ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించిన సందర్భంగా, దర్శనాలి రాసులై ఏతెంచిన నిత్య భక్తులతో నిండిన క్షేత్రం భక్తజన సంద్రమైంది. అయ్యప్ప స్వామి భక్తుల భక్తి పార వశ్యం అంబరాన్ని చుంబించింది. మార్గశిర శుక్ల పక్ష షష్ఠి యుక్త బుధ వారం పర్వదినాన గోదావరీ నదీస్నానాలకై ఉదయాత్పూర్వమే చేరుకున్న భక్తులు, అయ్యప్ప దీక్షా పరుల, నిత్యదర్శనాభిలాషుల మేలు కలయికతో క్షేత్రంలో భక్తి పారవశ్యం పొంగిపొర్లింది. అధిక సంఖ్యాకులైన భక్తులు ప్రధానాలయంలో నిత్య కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవస్థానంలో విక్ర యించిన పులిహెూర, లడ్డూలు ఇత్యాది ప్రసాదాలు, దేవస్థాన ఉచిత అన్నదాన కార్యక్రమం వినియోగించుకుని, అలసటలతో దేవాలయాల ప్రాంగణాలలోనే విశ్రమించారు. ధర్మపురి సిఐ కోటేశ్వర్, ఎస్.ఐ. కిరణ్ కుమార్ నేతృత్వంలో పోలీసులు భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు.

అంబేద్కర్ విగ్రహం వరకు కాగడాల ప్రదర్శన

స్టేషన్ ఘన్‌పూర్ నవంబర్ 29 (ప్రజామంటలు): జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ (బి.ఎస్. పి) ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. బి.సి. లకు 50% రిజర్వేషన్లు అమలు చేయాలని శివునిపల్లి అంబేద్కర్ విగ్రహం నుండి ఘన్‌పూర్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యమాన్ని ఉద్దేశిస్తూ బీఎస్పీ జనగామ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ నిరక్షరాస్యత అంధకార భారతంలో అక్షరాల వెలుగులు ప్రకాశింపజేసిన యోధుడు, బహుజన పితామహుడు, మహాత్మా జ్యోతిరావు పూలే అని, ఆయన జీవన సంఘర్షణ మనువాదుల కోటలను బద్దలు కొట్టిందని, ఆయన జీవిత పోరాటాన్ని బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకొని, మహాత్మా జ్యోతిరావు పూలేను తన గురువుగా ప్రకటించుకున్నారని అన్నారు. ప్రస్తుతం దేశంలో బి.సి ల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని, పెరిగిన జనాభాను బట్టి బి.సి. ల జనగణన కేంద్ర ప్రభుత్వం ఎందుకు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. అస్సలు జనాభే 10% నుండి 15% వరకు ఉన్న అగ్రవర్ణాలకు 10% రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు ఈ దేశంలో రాష్ట్రంలో 52% నుండీ 54% ఉన్న బిసి లకు 50% రిజర్వేషన్లు ఎందుకు పెంచరు అని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీశారు. రాబోయే రోజుల్లో బి.సి లకు 50% రిజర్వేషన్లు వచ్చేంత వరకు పోరాడతామని, బి.సి లకు చట్ట సభల్లో వారి జనాభా ప్రాతిపదికన 60-70 సీట్లు ఇస్తున్నామని, బహుజన్ సమాజ్ పార్టీ అంటేనే బి.సి ల పార్టీ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గంగారపు రజిని, బీఎస్పీ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు

మోకినపల్లి చక్రపాణి, బిఎస్పీ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ బి.వి.ఎఫ్. కన్వీనర్ నీరటి దీపక్ రాజ్, సముద్రాల ఘనపూర్ (స్టే) మండల ప్రధాన కార్యదర్శి జలగం ప్రవీణ్, బివిఎఫ్ చిల్పూర్ మండల కన్వీనర్ అభిషేక్, ఆరెస్పీ అభిమానులు సందీప్, బన్నీ, రాకేష్, , రాజశేఖర్, విజయ్, అశోక్, సురేష్, రఘు, అభిరామ్, నరేష్, సంజెయ్, హరికృష్ణ, గోపి, శ్రీనివాస్, రమేష్, ఎస్. వినయ్, నరేష్ పాల్గొన్నారు.

సర్దార్ పటేల్ కళాశాలలో

రక్తదాన శిబిరం

సికింద్రాబాద్ నవంబర్ 29 (ప్రజామంటలు): పద్మారావునగర్ లోని సర్దార్ పటేల్ కాలేజీలో ఎన్.ఎస్.ఎస్. యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. హెచ్.డీ.ఎఫ్.సీ బ్యాంక్, సెంట్రల్ బ్లడ్ బ్యాంక్ సాయంతో ఏర్పాటు చేసిన బ్లడ్ క్యాంపులో 70 మంది స్టూడెంట్స్ రక్తదానం చేశారు. రక్తదానం చేసిన స్టూడెంట్స్కు ఈసందర్భంగా సర్టిఫికెట్లను అందచేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హేమలత, సిబ్బంది అమర్ నాథ్ శర్మ, రాజశేఖర్, హెచ్.డీ.ఎఫ్.సీ బ్యాంకు సిబ్బంది విఠల్, సంధ్య, సెంట్రల్ బ్లడ్ బ్యాంకు ఇంచార్జీ స్వర్ణలత, ఎన్.ఎస్.ఎస్. ప్రొగ్రాం అధికారి కే.బాబు, ల్యాబ్ టెక్నిషియన్లు పాల్గొన్నారు.

ఎన్‌సిసి కాడేట్స్ ప్రత్యేకతను చాటాలి

జగిత్యాల నవంబర్ 29 (ప్రజామంటలు): ఎన్‌సిసి చూడగానే కాడేట్స్ తమ ప్రత్యేకతను చాటాలని, వారిని సమాజంలో భద్రతీ భావం కలగాలని, వారి డ్రెస్సింగ్, హాకిల్, సిఆర్, ప్రతీదానిలో ప్రత్యేకత ఉందని, అది సమాజ సేవలో చూపాలని "జగిత్యాల డిఎస్‌పి, రత్నాపురం ప్రకాశ్ అన్నారు. ఎస్‌కేఎన్‌ఆర్

కళాశాలలో జరుగుతున్న ఎన్‌సిసి, ఏటిసి 2 క్యాంప్ మూడవ రోజు ముఖ్య అతిథిగా హజరై గెస్ట్ లెక్చరర్ (అతిథి విద్యా చేసారు) వచ్చారు. ఎక్కువగా మొబైల్స్‌కి సమయాన్ని అవ్వకూడదని దానిని ఉపయోగకరమైన అంశాలకు మాత్రమే ఉపయోగించాలని సూచించారు. ఎన్‌సిసి ద్వారా ఎక్కువ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని దానిని ఉప యోగించుకోవాలని అన్నారు. ఎన్‌సిసి కాడేట్స్ అనగానే క్రమశిక్ష సమయం పాలనకు మారుపేరని వారిని చూసి నేర్చుకునేలా ఉండాలనారు. చట్టాలపై అవగాహన చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ డానియల్ లాలెజేమ్ ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాల ప్రిన్సిపల్ సుబేదార్ మెజర్ సాగరేసింగ్ ఎన్‌సిసి కెప్టెన్ రేల్ల సంజీవ్ బీ కళాశాల కాసే బేకర్, బి. ఎలిజబెత్ రాణి వివిధ జిల్లాల గనంలు, కేడేట్స్ పాల్గొన్నారు.

పోక్సో చట్టం, జువైనల్ చట్టాలపై

విద్యార్థులకు అవగాహన

జగిత్యాల నవంబర్ 29 (ప్రజామంటలు): విద్యార్థులందరికీ చట్టాలపై అవగాహన ఉండాలని, 18 సంవత్సరాల లోపు ఉన్న వాల్లు ఏ నేరానికి సంబంధించి అయినా 1098 నంబరును సంప్రదించాలని, ఫస్ట్ అడిషనల్ జిల్లా జడ్జ్, ఫోక్స్ కోర్టు సెషన్స్ జడ్జి ఏ. వీరయ్య అన్నారు. ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కళాశాలలో నడుస్తన్నీ ఎన్‌సిసి కాంప్ సందర్శించి ఎన్‌సిసి కాడెర్స్ ని ఉద్దేశించి సిఐడి చట్టాలు అవగాహన కల్పించారు. జువైనల్ చట్టాలు విద్యార్థులకు తెలిసి ఉండాలి అన్నారు. 18 సంవత్సరాల లోపు

వాల్లు ఏ వాహనాన్ని నడివినా అది నేరం అవుతుందన్నారు. అమ్మాయి వారి అనుమతి లేకుండా 40 సెకనులకు మంచి చూసినా అది నేరమవుతుందన్నారు. మొబైల్ ఫోన్ 30 సంబంధించి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. స్కూల్స్, కాలేజీ లలో ఎటువంటి రాగింగ్ అయినా నేరము అన్నారు. ఇతరుల వక్కలకు భంగం కలిగించినా అవి నేరమవు తుందన్నారు. 2012 లో వచ్చిన పోక్సి చట్టం ప్రకారం ఆ సంవత్సరాల లోపు ఉన్నీ చాల బాలికలు ఎవరికైననైనా ఎటువంటి అక్కత్యాలు అయినీ అది నేరంగానే భావించ బడుతుందన్నారు. వినిలే వేసినా, అసభ్యకరమైన సైగలు చేసిన నేరమన్నారు. పిల్లలను ప్రలోభాలను చూపి అత్యధిక పని చేయించడం నేరం అన్నారు. ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, నాకు తెలియదు అది నేరమని అనకూడదని నిర్భయ చట్టం, ఫోక్సో చట్టం, జువైనల్ చట్టాలపై అవగాడు ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో జగిత్యాల ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డా. ఏ. అశోక్ 9(1) కమాన్ డెంట్ ఆఫీసర్ డానియల్ లార్డెమ్, కెప్టెన్ ఆర్. సంజీవే ఎన్‌సిసి సిఆర్ఈ పిసిసి కాడేట్స్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రోగ్రాంలో

తమ సారు మర్రి శశిధర్ రెడ్డి మొదటి సారిగా

సోషల్ మీడియాలో సనత్ నగర్ నేతల పోస్టింగ్ లు

బీజేపీలో జాయిన్ తర్వాత ఫస్ట్ ఈవెంట్లో మర్రి శశిధర్ రెడ్డి

సికింద్రాబాద్ నవంబర్ 29 (ప్రజామంటలు): దశాబ్దాల తరబడిగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాజీ మంత్రి, ఎన్డీఎమ్ఏ మాజీ వైస్ ప్రెసిడెంట్ మర్రి శశిధర్ రెడ్డి ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరిన

విషయం విదితమే. బీజేపీ లో చేరిన తర్వాత మొదటిసారిగా మర్రి శశిధర్ రెడ్డి మంగళవారం నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలో 5 వ విడత ప్రజా సంగ్రామ యాత్ర ప్రారంభ సందర్భంగా అక్కడ జరిగిన బహిరంగ సభలో బీజేపీ స్టేట్ చీఫ్ బండి సంజయ్, కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ లతో కలసి బహిరంగ సభ వేధికపై ఆసీనులయ్యారు. తమ నేత మొదటిసారిగా బీజేపీ ప్రొగ్రామ్ లో పాల్గొన్నారని హర్షం వ్యక్తం చేస్తూ....సనత్ నగర్ కు చెందిన మర్రి అనుచరులు మాజీ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు సోషల్ మీడియాలో బైంసా సభ పోటోలను వైరల్ చేశారు.

రాఘుపట్నంలో క్రీడా స్థలాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ మకరంద్

గొల్లపల్లి నవంబర్ 29 (ప్రజామంటలు): ప్రభుత్వం సంకల్పించిన క్రీడా ప్రాంగణంలో ప్రతి గ్రామంలో త్వరగా ఏర్పాటు చేయాలని అడిషన్ కలెక్టర్ మంద

మకరంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం గొల్లపల్లి మండల గొల్లపల్లి శ్రీరాములపల్లె రాఘువపట్నం తిరుమలపూర్ (పీడీ) గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న క్రీడా ప్రాంగణాలను అడిషనల్ కలెక్టర్ పరిశించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో అనువైన స్థలాలను క్రీడ ప్రాంగణాలను అడిషనల్ కలెక్టర్ పరీక్షించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో అనువైన స్థలాలను క్రీడ ప్రాంగణాలను కేటాయించాలని అందుకు రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని గ్రామాల్లో అనువైన ప్రభుత్వ స్థలాలు అందుబాటులో లేని ఎడలా ప్రభుత్వ పాఠశాల మైదానాలను క్రీడాస్థలాలుగా పరిగణించాలని సూచించారు. క్రీడా ప్రాంగణంలో ఏర్పాటులో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు.

రామకృష్ణ డిగ్రీ కళాశాలలో
ఎన్‌సిసి దినోత్సవ వేడుకలు

జగిత్యాల నవంబర్ 29 (ప్రజామంటలు): స్థానిక రామక్రిష్ణ డిగ్రి, పి.జి. కళాశాలలో 75 వ ఎన్‌సిసి దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ఎన్‌సిసి

విద్యార్థులు వరకట్న నిర్మూలన, ఆడపిల్లల రక్షణ అనే అంశంపై ప్రతిజ్ఞ, చేసారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ యాదా రామక్రిష్ణ, ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు సామాజిక స్పృహ నేపథ్యంగా పలు అంశాలను గూర్చి ప్రబోధించారు. విద్యార్థులు ఈ సందర్భంగా వాల్మీకి, భగిని ఆవాసాలను నిరుపేద బాల బాలికల వసతి గృహాలను సందర్శించి బాల బాలికలకు బిస్కట్స్, భోజనానికి కావలసిన బియ్యము అందజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ ఆచంట మారుతీ శ్రీహరి రావు, ప్రిన్సిపాల్ కె. రాజేందర్, మౌంట్ కార్మెల్ ఉన్నత పాఠశాల ఎన్‌సిసి అధికారి సిహెచ్. మంగ ఎన్‌సిసి విద్యార్థులు, ఆవాసం విద్యార్థులు అధికారులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో ఖాతాలు పంపిణీ

మల్లాపూర్ నవంబర్ 29 (ప్రజామంటలు): భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన మొగిలిపేట కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో కుస్తపూర్ ప్రభుత్వ పాఠశాలలో గల

విద్యార్థులకు ఉపకార వేతనాల కోసం జీరో బ్యాలెన్స్ ఖాతాలు ఇవ్వటం జరిగింది. ఇచ్చట కెనరాబ్యాంక్ సిబ్బంది పిప్పెర అన్వేష్ కుమార్ మాట్లాడుతూ.... కెనరా బ్యాంక్ వారు విద్యార్థులకు అందిస్తున్న పథకాలను ఉపయోగించుకుని భవిష్యత్ లో ఉన్నత విద్య అభ్యసించి ఉన్నతంగా స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నునవత్ రాజు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

షర్మిల పాదయాత్ర, బస్సు దగ్నం

మల్లాపూర్ నవంబర్ 29 (ప్రజామంటలు): షర్మిలమ్మ పాదయాత్ర బస్సు దగ్నం చేయడం సిగ్గు చేటు అని సబ్ కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చినట్లు మల్లాపూర్

మండల నాయకులు తెలిపారు. తెరాస ప్రభుత్వ అవినీతిని ప్రజల్లో ఎండగడుతూ విజయవంతంగా సాగుతున్న షర్మిలమ్మ పాదయాత్రకు అడుగడుగున ఆటంకాలు సృష్టిస్తున్న వారిపై కటిన చర్యలు తీసుకోవాలి. పోలీసుల సమక్షంలో బస్సు ను ధగ్నం చేస్తున్నప్పటికీ దుండగులను కనీసం ఆపే ప్రయత్నం కూడా చేయకపోవడం సిగ్గుచేటు. ఈ దుర్మార్గానికి పాల్పడిన తెరాస దుండగులను అరెస్ట్ చేసి కటిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఇక పైన ఇలాంటి సంఘటనలు పునావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ వైఎస్ ఆర్టిపి మల్లాపూర్ మండల అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు పోలస వివేక్, రవితేజ, గణేష్ తదితరులు మెటుపల్లి సబ్ కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు.

జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కళాశాల
విద్యార్థుల స్వాగత ఉత్సవం

మెట్ పల్లి నవంబర్ 29 (ప్రజామంటలు): జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కళాశాల ప్రథమ సంవత్సర విద్యార్థిని విద్యార్థులకు తృతీయ ద్వితీయ సంవత్సర విద్యార్థిని విద్యార్థులు స్వాగతం ఉత్సవ కార్యక్రమాన్ని మనోహర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా సంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన అనంతరం మాట్లాడుతూ... కళాశాల వ్యవస్థ ఉద్దేశం గ్రామీణ ప్రాంత

విద్యార్థిని విద్యార్థులకు విలువలతో కూడిన ఉన్నత విద్యను అందించాలని సదుద్దేశంతో స్థాపించడం జరిగిందని ,ఇందులో ఉన్నత చదువు పూర్తి చేసుకున్న ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని వారు కళాశాల పేరు ప్రఖ్యాతలు చేస్తున్నారని, వారికి చెప్పేది ఒకటే లక్ష్యము సాధించాలనే ఉద్దేశ పట్టుదల ఉండాలని దీని ద్వారా ప్రతి ఒక్కరు ఉత్తమ పౌరులుగా ఉన్నత స్థానంలోకి చేరుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, చైర్మన్ మహాజన్ నర్సింలు, డైరెక్టర్ కమలాకర్ రావు, వేణుగోపాల్, దొంతుల రాజ్ కుమార్, చెర్ల పెల్లి రాజేశ్వర్ గౌడ్, సాయి గౌతమ్, ప్రిన్సిపాల్ కె.వి. సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రాసి గుట్ట రహస్యం
డిస్కవర్ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి

జనగామ నవంబర్ 29 (ప్రజామంటలు): రాసి గుట్ట ఎక్కిన వారు పసుపు రంగులోకి మారిపోతారు. కారణమేమిటి ? చరిత్ర పరిశోధకుడు, డిస్కవర్ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి తన మిత్ర బృంద సభ్యులు రాజు రెడ్డి, సందీప్, దిలీప్ రెడ్డి, విజేందర్ లు గుట్ట పైకీ చేరుకునే క్రమంలోనే కాళ్లు పసుపు రంగు లోకి మారడం గమనించారు. ఈ రహస్యం తెలుసుకోవడానికి గుట్టపై చాలా సేపు గడిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం , గుంటుపల్లి చెరువు తండా పరిధిలో రాసి గుట్ట ఉంది. దట్టమైన అడవి గుండా ప్రయాణిస్తే రాసి గుట్ట చేరుకోవచ్చు. వర్షా కాలంలో నాలుగు జలపాతాల దూకుతాయి. అడవులతో కప్పి ఉన్న పొడవైన కొండల మధ్య రాసిగుట్ట వుంది. గుట్టపై బాగాన లేటరైట్ శిలలు ఉన్నాయి. దీనినే లేటరైట్ క్యాపింగ్ అంటారు. అధిక ఉష్ణోగ్రతలు అధిక వర్షపాతం ఉన్న ప్రాంతాల్లో ఇవి ఏర్పడతాయి.సమీపంలో నాలుగు చిన్న చిన్న జలపాతాలు ఉన్నాయి. లేటరైట్ శిలలు గాలి, నీరు, వాతావరణానికి ఆక్సీకరణం చెంది గుల్లలు గుల్లలుగా లేదా స్పాంజ్ వలే తయారవుతాయి. జాజు పసుపు రంగు లేదా నారింజరంగును సంతరించుకుంటాయి. ఈ శిలల్లో నాణ్యత తక్కువగా ఉన్న హేమటైట్ తో పాటు లెమొనైట్ లు ఉంటాయి. రాసి గుట్ట పైకి ఎక్కే మార్గంలో మట్టి, చిన్న చిన్న రాళ్ళు, లెమొనైట్ యొక్క చిన్న చిన్న ఖనిజపు రేణువుల మధ్య ఖాళీలు ఏర్పడి నేల వదులుగా మారింది. చెప్పులతో ఎక్కినప్పుడు నిటారుగా మరియు వదులుగా ఉన్న మట్టిపై జారి పడిపోతారు. చెప్పులు విడిచే ఎక్కాలి.రాసి గుట్ట పైభాగానికి ఎక్కుతున్నప్పుడు పసుపు రంగు ఉన్న దూళి గాలిలోకి లేస్తున్నది.ఇదే పసుపు రంగు ధూళి లేదా దుమ్ము పాదాలు, చేతులపైకి చేరడంతో పసుపు రంగులో కనిపిస్తున్నాయి. అంతగాని శరీర వర్ణంలో మార్పు రాదు. భారీ వర్షాలు కురిసినప్పుడు మట్టిలోని పోషకాలు కొట్టుకుపోతాయి. తద్వారా సున్నము సిలికా కొట్టుకుపోతాయి ఇనుము అల్యూమినియం ఆక్సైడ్లు ఉండే నేల వెనుకబడిపోతుంది. ఈ కారణంగా రాసిగుట్టపై భాగాన లేటరైట్ రకానికి చెందిన శిలలు కనిపిస్తున్నాయి. లేటరైట్ క్యాపింగ్ ఉన్న రాసి గుట్ట, దట్టమైన అడవులు, స్వయం సమృద్ధి దిశగా దూసుకుపోతున్న స్థానిక గుంటుపల్లి గ్రామం విశేషంగా ఆకర్షిస్తోంది. ఈ గ్రామస్తులు

ఎవరికి వారే తమ తమ ఇంటి అవసరాల కోసం అన్ని రకాల పంటలు, పసుపు, కండగడ్డ, పళ్ళు కూరగాయలు మొదలైన ఆహార పదార్థాలతో పాటు, కోళ్లు మేకలు గొర్రెలు ఇళ్ల ముందే పెంచుకుంటున్నారు. ప్రభుత్వం ఎకో టూరిజం కింద అభివృద్ధి చేసుకోవచ్చు. రాసిగుట్ట వెళ్ళడానికి తోవ చూపే గుర్తులు ఏర్పాటు చేస్తే బాగుంటుందని రత్నాకర్ రెడ్డి అన్నారు.

బీసీ విద్యార్థి యువజనుల హక్కులకై
డిసెంబర్ రెండు నుండి పోరు యాత్ర

జగిత్యాల నవంబర్ 29 (ప్రజామంటలు): తాటికొండ విక్రమ్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు మంగళవారం జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ఆవరణలో బీసీ సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షులు గాజుల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన పోరు యాత్ర పోస్టర్ను ముఖ్య అతిథిగా విచ్చేసిన విక్రమ్ గౌడ్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగినది. వారు మాట్లాడుతూ.... గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, మరియు ఫీజు రీయింబర్స్మెంట్స్ 3270 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని దీని కారణంగా పేద విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని కాలేజీ యజమాన్యాల ఒత్తిడికి తట్టుకోలేక విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారని తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికీ 24 మంది విద్యార్థులు ఫీజులు కట్టలేక ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే అని ఈ పాపం రాష్ట్ర ప్రభుత్వానిదే అని వీరు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ బీసీ కార్పొరేషన్ ద్వారా ఏ ఒక్క బీసీ కూడా ఒక్క రూపాయి కూడా సబ్సిడీ రుణం దక్కలేదని వెంటనే బీసీలకు 25 వేల కోట్లతో ప్రతి బీసీ కుటుంబానికి 10 లక్షల రూపాయల సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, రాష్ట్రంలో ఉన్న బీసీ సంక్షేమ హాస్టల్లకు సొంత భవనాలు నిర్మించాలని ఇటీవల కాలంలో బీసీ విద్యార్థుల అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అయితే బీసీలను ఓట్లు వేసే యంత్రాలు గానే చూస్తున్నరు తప్ప మనుషులాగా కూడా చూస్తలేదు, బీసీల కులఘనత చేసి బీసీల లెక్కలు తీయాలని బీసీలకు జనాభా దామాష్క ప్రకారం 50% చట్టసభలు రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ రిజర్వేషన్లు కూడా పార్లమెంట్లో 104వ సవరణ చేసి చట్టబద్ధత కల్పించాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ఎవరికి లేని క్రిమిలేయర్ పద్ధతి కేవలం బీసీలపై ఎందుకని, దేశవ్యాప్తంగా ఓబీసీ విద్యార్థుల కేవలం 1000 ఫెలోషిప్లు ఉండడం చాలా చిగ్గుచేటు అని దాన్ని వెంటనే 35 వేలకు పెంచాలని, జాతీయ న్యాయ కళాశాలలో ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని జాతీయస్థాయిలో ఫీజు రియంబర్మెంట్స్ పథకాన్ని అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల పట్ల మొండి వైఖరి ప్రవర్తిస్తే రాబోయే రోజుల్లో బీసీలు కచ్చితంగా తగిన గుణపాఠం

చెప్తారని వారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఓరగంటి భార్గవరాము బీసీ సంక్షేమ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, ఆకుల నాగరాజు, ఇంద్రం రజక, అల్వాల అర్జున్, సంజీవ్ గౌడ్, పులి నరసయ్య ముదిరాజ్జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,గట్ల ప్రతాప్ జిల్లా ఉపాధ్యాయులు , అక్కినపల్లి కాశీనాథం టిడిపి రాష్ట్ర కార్యదర్శి, పెండం గంగాధర్, మారవేణి క్రాంతి, విజయ్ కుమార్ న్యాయవాది, కొరుగంటి సాయికుమార్, మంతెన అక్షయ్, నేరెళ్ల చంద్రమౌలి గౌడ్, రంగు శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి బోనాల జాతరలో ప్రముఖులు

హాజరైన జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్
బీజేపీ నాయకులు జనపురెడ్డి సురేందర్ రెడ్డి

భీమదేవరపల్లి నవంబర్ 29 (ప్రజామంటలు): మండలంలోని మాణిక్యాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దమ్మతల్లి బోనాలకు హనుమకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, బీజేపీ నాయకులు జనపురెడ్డి సురేందర్ రెడ్డి వేరువేరుగా హాజరైనారు. అనంతరం జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ, పెద్ద ఎత్తున బోనాలు నిర్వహిస్తున్న ముదిరాజ్ సంఘ సభ్యులను అభినందించారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులు తెలంగాణ ప్రజలపై ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులు సుధీర్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. బీజేపీ నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో అందరూ పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాణిక్యాపూర్ సర్పంచ్ వేల్పుల రవీందర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఐలబోయిన సాంబయ్య, సభ్యులు పిల్లి సంపత్, కోటి, మొగిలయ్య, సానబోయిన మొగిలయ్య, బిక్షపతి, సంపత్, వీరయ్య, స్థానిక తెరాస నాయకులు తాళ్లపల్లి రాజయ్య, తిరుపతి, కుమారస్వామి, కొత్తకొండ దేవస్థానం డైరెక్టర్ ఓదేలు, జి ప్రవీణ్

కుమార్, బుర్ర యాదగిరి, కుమారస్వామి, క్రాంతి కుమార్, సంపత్, రాజయ్య, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

అప్స బస్వరాజ్‌కు
రాజ్యాంగ స్ఫూర్తి పురస్కార్ ప్రధానం

సికింద్రాబాద్ నవంబర్ 29 (ప్రజామంటలు): సామాజిక సేవా రంగంలో 25 ఏండ్లు పూర్తి చేసుకున్న పద్మారావు నగర్ లోని అప్స స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ ఎం. బస్వరాజ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి పురస్కారం -2022 కు ఎంపికయ్యారు. మంగళవారం రవీంద్రభారతి సెమినార్ హాల్లో జరిగిన 73వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా జరిగిన సదస్సులో తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, టీ.ఎస్.పీ.ఎస్.సీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి , టీ.ఎస్.ఎమ్.ఎస్.ఐ.డీ.సీ. ఛైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి లు ఎం.బస్వరాజ్ కు ఈ పురస్కారం అందచేసి, అభినందించారు. ఈ సందర్భంగా బస్వరాజ్ మాట్లాడుతూ.... బాబా సాహెబ్ అంబేద్కర్ తనకు నిజమైన స్ఫూర్తి ప్రదాత అని, ఆయన ఆశయాలకు అనుగుణంగా సామాజిక సేవా రంగంలో మరింత భాధ్యతగా పని చేస్తానని, తనకు పురస్కారం అందజేసిన

దిశ సేవా సంస్థ, బహుజన గళం పత్రిక నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

గోల్డ్ మెడల్ సాధించిన
విద్యార్థులకు ఎన్ఎస్‌యూఐ సన్మానం

జనగామ నవంబర్ 29 (ప్రజామంటలు): కాకతీయ యూనివర్సిటీ స్పోర్ట్స్ లో జనగామ జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి గోల్డ్ మెడల్ సాధించిన జి.చరణ్ , బ్రాంజ్ మెడల్ సాధించిన జి.ఉదయ్ కుమార్, సహకరించిన పిడి కళ్యాణి, రాష్ట్ర ఉత్తమ టీచర్ అవార్డ్ ని సాధించిన శ్రీనివాస్ గౌడ్ ని

షీల్డ్ లు అందించి ఎన్ ఎస్ యు ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ముఖ్య అతిధులు సభాధ్యక్షులుగా చిలువేరు అభి గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని కళాశాల విద్యార్థులు ఎంపిక అవ్వడం చాలా గర్వంగా ఉందన్నారు. విద్యార్థులందరు ఇదే విదంగా చదువుతో పాటు స్పోర్ట్స్ లో కూడా ఆక్టివ్ గా ఉండి కళాశాలతో పాటు జిల్లాకి కూడా మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ఈ వయసులో ఏర్పరచుకున్న పునాదే భవిష్యతుని నిర్ణయిస్తుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మాట్లాడుతూ.... ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఎన్ఎస్‌యూఐ బృందానికి, అభి గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్‌యూఐ ఇంచార్జి గోపిచంద్, అజయ్, రాజు, ప్రవీణ్, ఉదయ్, అరవింద్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత తహసీల్దార్ చంద్రసేనరెడ్డి ధరణి పోర్టల్ మార్చాలని చేస్తున్న 27 గంటల సత్యాగ్రహానికి సాదిక్ ఫౌండేషన్ చైర్మన్ సాదిక్ అలీ హైద్రాబాద్ లో ఆయన స్వగృహంలో కలసి సంఘీభావం ప్రకటన. ధరణి పోర్టల్ పై సమగ్ర అధ్యయనం అవసరమని, కొత్త రెవెన్యూ చట్టం కూడా సమగ్రంగా లేదని చెబుతూ చేస్తున్న పోరాటానికి మద్దతు ప్రకటించారు.

ఐద్వా జనగామ
జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎం.డి. షబానా

జనగామ నవంబర్ 29 (ప్రజామంటలు): అఖిలభారత ప్రజాతంత్ర

ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జనగామ జిల్లా ప్లీనం సమావేశం ఇర్రి అహల్య అధ్యక్షతన జరిపి నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు.జిల్లా కార్యదర్శిగా ఉన్న ఉరుసుల మహేశ్వరి కార్యదర్శిగా పని చేయలేనని సభ్యురాలుగా ఉంటాననీ చెప్పారు. ఆ స్థానంలో నూతన కార్యదర్శిగా ఎండి షబానాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా చీర రజితను కమిటీ సభ్యులుగా కామెడీ చంద్రకళ, దైద రాములమ్మ తాటికాయల రేణుకను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పందిళ్ళ కళ్యాణి, పొన్నాల ఉమా బూడిద, అంజమ్మ, కొండ వరలక్ష్మి, సిహెచ్. శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

వీరభద్ర స్వామి దేవస్థానంలో టెండర్లు

భీమదేవరపల్లి నవంబర్ 29 (ప్రజామంటలు): కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జాతరలో కొబ్బరి కాయలు అమ్ము కొను హక్కు, కొరమీసాలు, గుమ్మడికాయలు అమ్ముకొను హక్కు, పుట్నాలు, ప్యాలాలు అమ్ముకొను హక్కు టెండర్ కం బహిరంగ వేలములు డిసెంబర్ 5న దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఈఓ కిషన్ రావు తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు దరావత్తు సొమ్ము డీడీ రూపంలో గాని, నగదు రూపంలో గానీ చెల్లించాలని తెలిపారు. ఆధార్ కార్డ్ చెక్ లను వెంట తీసుకు రావాలని తెలిపారు.

తొలిమెట్టు కార్యక్రమాన్ని
విజయవంతం చేయాలి

భీమదేవరపల్లి నవంబర్ 29 (ప్రజామంటలు): విద్యార్థులు అన్ని విషయాలలో సామర్థ్యాలు సాధించుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలని

ఎంపీడీవో లంకపల్లి భాస్కర్ అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం రివ్యూ మీటింగ్ మంగళవారం ఎంపీడీవో సమావేశం మందిరంలో మండల నోడల్ ఆఫీసర్ ఎం. సునీత రాణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఉపాధ్యాయులు కృషి చేసి టిఎల్ఎం వినియోగిస్తూ ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ నోడల్ ఆఫీసర్లు ఎం. కుమారస్వామి, డి. ప్రభాకర్, పి. ఝాన్సీ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

దేశభక్తి పెంపొందేలా
చిగురుమామిడిలో నిత్య జనగణమన
చిగురుమామిడి ఎస్సై , సర్పంచ్

చిగురుమామిడి నవంబర్ 29 (ప్రజామంటలు): మండలంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన నిత్య జన గణ మన వల్ల మండలంలోని ప్రజల్లో దేశభక్తి భావం పెంపొందుతుందని తద్వారా జాతీయ సమైక్యతని కాపాడ గలుగుతామని చిగురుమామిడి ఎస్సై డి. సుధాకర్, చిగురుమామిడి సర్పంచ్

బెజ్జంకి లక్ష్మణ్ అన్నారు. నిత్య జనగణమనలో భాగంగా ఈరోజు ఉదయం 9 గంటలకు చిగురుమామిడి అంబేద్కర్ చౌరస్తా వద్ద నిత్య జనగణమనలో చిగురుమామిడి సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిగురుమామిడి ఎస్సై డి. సుధాకర్ మాట్లాడుతూ.... పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిత్య జనగణమన ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని ఈ నిత్య జనగణమన వల్ల మండల కేంద్రంలోని ప్రజలకు, యువకులకు మరియు విద్యార్థులకు దేశభక్తి వైపు నడిపించిన వారావుతామని, ఉదయం పూట జాతీయ జెండాను మదిలో తలుచుకొని దేశభక్తిని మనసులో నింపుకొని జనగణమన ఆలపించడం యువకుల్లో మార్పు తీసుకురావడానికి దోహద పడుతుందని సర్పంచ్ అన్నారు.

తిరుమల బాలాజీ సన్నిధిలో
డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు దంపతులు

హుజూరాబాద్ నవంబర్ 29 (ప్రజామంటలు): కలియుగ ప్రత్యక్షద్దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, సుధశ్రీ దంపతులు మంగళవారం ప్రాత:కాల బిగినింగ్ బ్రేక్ (ప్రోటోకాల్) దర్శనం చేసుకున్నారు. వారు సోమవారం కూడా స్వామివారి సన్నిధిలో గడిపారు. ఈసందర్భంగా దర్శనాల అనంతరం రంగనాయక మండపంలో అర్చక స్వాములు శేషవస్త్రాలు కప్పి, వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. వరుసగా (సోమ, మంగళవారం) రెండు రోజులపాటుగా స్వామి వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని డా. వకుళాభరణం పేర్కొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత లావాదేవిలపై
అవగాహన సదస్సు

ఇబ్రహీంపట్నం నవంబర్ 29 (ప్రజామంటలు): ఇబ్రహింపట్నం మండలం వర్షకొండ గ్రామంలో కేడీసీసీ బ్యాంక్ అధ్వరంలో ఆర్ధిక అక్ష రాస్తత నగదు రహిత లావదేమిలపై, ఖాతాదారులకు, రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు



చేయడం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ ఎల్ గాంధీ నాయక్ మాట్లాడుతూ%%. ఖాతాదారులకు ఐఎంపిఎస్, యూపీఐ, గూగుల్ పే , ఫోన్ పే సౌకర్యాలు అందు బాటులోకి వచ్చాయని తెలిపారు. మరియు ఫిక్స్ డిపాజిట్స్ పై వాణిజ్య బ్యాంకుల కన్నా అధిక వడ్డీ చెల్లిస్తున్నట్లు తెలిపారు. గృహ నిర్మాణాలు, కోనుగోలు, విదేశీ విద్య రుణాలు, డైరీఫామ్, పౌల్ట్రీ, వాహన కొనుగోలు ఇతర రుణాలు అందిస్తున్నాట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంగిలి పెల్లి లక్ష్మణ్, ఎంపీటీసీ మండల ఫారం అధ్యక్షుడు పొనుకంటి చిన్న వెంకటి, దొంతుల తుక్కారం పాల్గొన్నారు.

స్వచ్ఛతలో మేటి హుస్నాబాద్ నగరం

హుస్నాబాద్ 29 నవంబర్ (ప్రజామంటలు): స్వచ్ఛ సర్వేక్షన్ 2023 లో భాగంగా "స్వచ్ వార్డ్ కాంపిటీషన్" కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘ చైర్పర్సన్ శ్రీమతి ఆకుల రజిత వెంకన్న ఆధ్వర్యంలో గత రెండు రోజులలో పలు

స్కూల్స్, హాస్పిటల్స్ మరియు హోటల్స్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. స్వచ్ఛతలో మేటి ఉన్న స్కూల్స్ కృష్ణవేణి (మాంటిసోరి) టాలెంట్ స్కూల్, సి.వి. రామన్ స్కూల్ కి, బృందావన్ ఫ్యామిలీ అండ్ రెస్టారెంట్ కి, శ్రీ శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారికి పురపాలక సంఘం తరఫున సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ కమిషనర్ రాజమల్లయ్య కౌన్సిలర్లు బోజ రమాదేవి, కోమటి స్వర్ణలత, భూక్య సరోజన, సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య
బ్రహ్మ గర్జన సన్నాహక సమావేశం

హైదరాబాద్ నవంబర్ 29 (ప్రజామంటలు): తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య హైదరాబాద్, ఆర్ ఆర్ డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో హైదరాబాదులో ఎల్బీనగర్ దగ్గర శ్రీ వైష్ణవ సేవా సంఘం అధికార అనధికార ప్రొఫెషనల్ ని, వివిధ రంగాలలో ఉన్న పెద్దలందరిని కలిసిన తర్వాత మన కార్యాచరణ ప్రణాళిక పూర్తిస్థాయి కమిటీ లను వేయడం జరుగుతుందన్నారు.

హాలులో జరిగిన బ్రహ్మ గర్జన సన్నాహక కార్యక్రమమునకు సంబంధించిన సమావేశమునకు విశేష స్పందన లభించింది. జంట నగరాలలోని మన అనుబంధ సంఘ సభ్యులు, ఆత్మీయులు,శాశ్వత ఆహ్వానితులు, వివాహ పరిచయ వేదిక నిర్వాహకులు అందరూ విచ్చేశారు. బ్రహ్మగర్జన కార్యక్రమానికి సంబంధించిన ప్రణాళిక కార్యాచరణ విషయములను చర్చించడం జరిగినది. బ్రహ్మగర్జన కార్యక్రమము విజయవంతం చేయడానికి అన్ని విధాలుగా కృషి చేస్తామని, సహాయ సహకారాలు అందిస్తామని, హాజరైన సభ్యులందరూ తమ సమ్మతిని తెలియజేశారు. సమావేశము ఎంతో ఆహ్లాదముగా జరిగినది. త్వరలో రాష్ట్రంలో ఉన్న వివిధ సంఘాల వారిని, మన బ్రాహ్మణ హైదరాబాద్ – ఆర్.ఆర్. డిస్ట్రిక్ అధ్యక్షులు తులసి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో శ్రీ వైష్ణవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్టీ చారి ఆతిథ్యముతో విందు భోజనము అందించారు. సమావేశమును విజయవంతము చేసిన వారందరికీ, వ్యక్తిగత కారణముల వలన రాలేకపోయిన వారందరికీ ధన్యవాదములు తెలియ చేస్తున్నామని పేర్కొన్నారు. జీవితకాలం బ్రాహ్మణుల సేవలో ఉంటామన్నారు. వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ, రాష్ట్ర అధ్యక్షులు. బోర్పట్ల హన్మంతా చారి ముఖ్య సలహాదారులు, గాడిచర్ల నాగేశ్వర సిద్ధాంతి ప్రధాన కార్యదర్శి, తులసి శ్రీనివాస్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు, మునిపల్లె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా దీక్ష దివస్
తెలంగాణ మలిదశ ఉద్యమానికి కీలక మలుపు కేసీఆర్ దీక్ష

జమ్మికుంట నవంబర్ 29 (ప్రజా మంటలు): దీక్షా దివస్ సందర్భంగా టీఆర్ఎస్ వి రాష్ట్ర అధ్యక్షులు, హుజురాబాద్ నియోజకవర్గ తెరాస ఇంచార్జ్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణంలో టీఆర్ఎస్ వి అధ్వర్యంలో దీక్షాదివస్ కార్యాక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. పలు ప్రభుత్వ పాఠశాలల్లో నోట్ బుక్కులు, పెన్నులు పంపిని చేసి, పలు హాసుపత్రులల్లో చికిత్స పొందుతున్న వారికి పండ్లు పంపిని

చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కెసిఆర్ ఉద్యమ నాయకునిగా తెలంగాణ వచ్చుడో%%% కేసీఆర్ చచ్చుడో అనే నినాదంతో ఆమరణ దీక్షకు దిగారన్నారు. 60 యేళ్ళ తెలంగాణ పోరాటం గత పాలకులు విఫలయత్నం చేస్తున్న సంధర్భంలో కేసీఆర్ గారి దీక్ష ఉద్యమాకారుల్లో గొప్ప స్ఫూర్తిని నింపింది అని నాయకులు గుర్తు చేశారు. కేసీర్ దీక్ష తోనే ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం మొదటి ప్రకటన చేశారన్నారు. కెసిఆర్ నాయకత్వంలో అనేక ఉద్యమ కార్యాక్రమాలతో అప్పటి ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి తెలంగాణ ఇవ్వక తప్పని పరిస్థితిని తెరాస పార్టీ పోరాటం వల్ల సాధ్యం అయింది అన్నారు. అదే స్ఫూర్తితో దేశంలో విచ్చలవిడి విధానాలతో అరాచక పాలన సాగిస్తూ దేశ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్న మోడీ, అమిత్ షా ల నుంచి విముక్తి కలిగించేందుకు కేసీఆర్ నాయకత్వంలోని బి ఆర్ ఎస్ పార్టీ బలమైన ఆయుదం అవుతుందని నాయకులు అన్నారు. ఈ కార్యాక్రమంలో టీ ఆర్ ఎస్ వి నాయకులు అన్నం ప్రవీణ్, పర్లపల్లి నాగరాజు,ఆవుల తిరుపతి, తోడేటి మధు, కారింగుల రాజేందర్ , రాజు పోతరాజు, గైకోటి రాజు, హరీష్, శ్రీకాంత్, దీపక్, మహేష్ తదితరులు పాల్గోన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి
షర్మిల పాదయాత్రకు పూర్తి భద్రత కల్పించాలి
జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ డిమాండ్

జగిత్యాల నవంబర్ 29 (ప్రజామంటలు): వైఎస్ రాజశేఖర్ రెడ్డి తరహాలోనే తెలంగాణా లో సుపరిపాలన అందించేందుకు వైఎస్ షర్మిల చేపడుతున్న పాదయాత్ర పై తెరాస గుండాలు దాడి చేసి వాహనాన్ని కలబెట్టడాన్ని తీవ్రంగా ఘడిస్తున్నామని తెలంగాణలో

షర్మిల పాదయాత్రకు ప్రభుత్వం పూర్తి భద్రత కల్పించాలని వైఎస్ఆర్ టి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట వైఎస్ఆర్టిఫి జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చెదల సత్యనారాయణ మాట్లాడుతూ.... తెలంగాణా ప్రజల ఆకాంక్షలను తెలుసుకోవడానికి వైఎస్ షర్మిల పాదయాత్ర చేపట్టిందన్నారు. పెరుగుతున్న ప్రజల ఆదరణ తో తట్టుకోలేని తెరాస శ్రేణులు వైఎస్ షర్మిల వాహనంపై దాడికి దిగారన్నారు. ఇంతటితో ఆగకుండా పోలీసులు షర్మిలను అరెస్ట్ చేసి హైద్రాబాద్ కు తరలించడం అన్యాయమన్నారు. సత్వరమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తెలంగాణాలో షర్మిల పాదయాత్రను కొనసాగించేలా చర్యలు చేపట్టాలని, దాడికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆయన వెంట జిల్లా కో ఆర్డినేటర్ కాముని గంగాధర్, రాజమ్మ, వినయ రెడ్డి తోపాటు పలువురు మహిళా నాయకురాళ్లు ఉన్నారు.

నిరుద్యోగ భృతి చెల్లించాలని
బీజేపీ యువ మోర్చా డిమాండ్

భీమదేవరపల్లి నవంబర్ 29 (ప్రజామంటలు): రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని బీజేపీ యువ మోర్చా మండల అధ్యక్షులు బొల్లంపల్లి శ్యామ్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. శ్యామ్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు రూ.లు 3016/-

భృతిని చెల్లిస్తామని నాలుగు సంవత్సరాల క్రితం ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదని ఎద్దేవా చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమ సమయంలో ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న హామీ రాష్ట్రం సాధించి ఎనిమిదేళ్లయిన అమలు చేయక పోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం ప్రధాన కార్యదర్శి నితిన్, తాళ్లపల్లి సతీష్ పాల్గొన్నారు.

ప్రతి బీజేపీ కార్యకర్త
సైనికుడిగా పనిచేయాలి
బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్

ధర్మపురి నవంబర్ 29 (ప్రజామంటలు): ధర్మపురి పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు బెజ్జరపు లవన్ ఆధ్వర్యంలోజరిగిన పట్టణ కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యమ్ మాట్లాడుతూ 2023 సంవత్సరంలో బిజెపి రాష్ట్రంలో అధికారం లోకి రావాలంటే

బూతు స్థాయిలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని బూతు స్థాయి కమిటీలను పటిష్టం చేసి స్థానిక సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలన్నారు. బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామయాత్ర వల్ల బిజెపికి రాష్ట్రంలో రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని అందుకే జిల్లాలో పాదయాత్ర జరిగే సమయంలో నియోజకవర్గము నుండి బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యి బీజేపీ సత్తా చాటలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు బండారి లక్ష్మణ్, ఓబీసీ మోర్చా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, బీజేపీ పట్టణ ప్రధానకార్యదర్శి కస్తూరి శరత్, నరవేని మూర్తి, పోగుల గుండయ్య, కస్తూరి రాజన్న, పల్లెర్ల సురేందర్, స్తంభంకాడి శ్యామ్, బండారి గణేష్, సంగి మాధవ్, కశెట్టి హరీష్, మండలోజు సూరజ్, సత్యనారాయణ, అసం సురేష్, శ్రవణ్, నరసింహులు, వేరవేని వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్ వాడీ కేంద్రానికి
30 వేల ఫర్నీచర్ ఇచ్చిన వద్దిరాజు

ఖమ్మం నవంబర్ 30 (ప్రజామంటలు): పేదసాదలను ఆదుకునే విషయంలో ఎల్లప్పుడు ముందుండే రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం జాన్ బాద్ తండా అంగన్ వాడీ కేంద్రంలో కనీస మౌలిక

సదుపాయాలు లేక సిబ్బంది, చిన్నారులు పడుతున్న ఇబ్బందుల గురించి గ్రామస్తులు ఎంపీ రవిచంద్ర దృష్టికి తీసుకువచ్చిన ఆయన సానుకూలంగా స్పందించారు. కేంద్రానికి అవసరమైన 4 పెద్ద బల్లలు, 10 కుర్చీలు, బీరువాను గ్రామస్తుల సమక్షంలో సిబ్బందికి అందించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు రాజోలు నరసింహారావు, టిపియుఎస్ జిల్లా అధ్యక్షుడు మత్తి వెంకటేశ్వర్లు, సర్పంచ్ మాలోత్ పద్మ,ఎంపీటీసీ కళింగ రెడ్డి, ఉప సర్పంచ్ బుక్యా సాల్క్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోడా భీమా, మాతృశాఖ అధ్యక్షుడు బాణోత్ కిషన్, అంగన్ వాడీ టీచర్ విజయ పాల్గొన్నారు.

ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం పై
నిరుద్యోగులకు అవగాహన సదస్సు

జనగామ నవంబర్ 29 (ప్రజామంటలు): జనగామ జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సదస్సుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 100 మంది అభ్యర్థులు హాజరై పథకం యొక్క వివరాల

వివిధ రంగాలలో గల ఉపాధి అవకాశాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ అభ్యర్థులు వివిధ పథకాలు ఎంచుకొని స్వయంకృషి ద్వారా ఎదగాలన్నారు. ప్రభుత్వం ద్వారా సబ్సిడీ, బ్యాంకుల ఆర్థిక సహాయంతో యూనిట్ల నిలుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి ఉపాధి పథకం మార్గదర్శకాలు వివిధ ప్రాజెక్టు అవకాశాలు విజయగాథలు తదితరాంశాలపై జిల్లా పరిశ్రమల అధికారి కే.రమేష్ వివరించారు. మరిన్ని వివరాలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా పరిశ్రమల కేంద్రం రూమ్ నెంబర్ (ఎస్ 18) లో సంప్రదించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కెవిఐబి రీజినల్ మేనేజర్ అశోక్ కుమార్, లీడ్ బ్యాంకు అధికారి శ్రీధర్, ఎస్బిఐ శిరీష, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకన్న, బీసీ డెవలప్మెంట్ అధికారి రవీందర్, మెప్మా పీడీ హర్షవర్ధన్, డిక్కీ కోఆర్డినేటర్ రాజేశ్వరి, జనగామ మండలం పరిషత్ అధ్యక్షులు కళింగరాజు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల సమీకృత కలక్టరేట్‌ను
పరిశీలించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల నవంబర్ 29 (ప్రజా మంటలు) :జిల్లా కేంద్రంలోని ప్రస్తుత కలెక్టరేట్ కు సమీపంలో నిర్మించిన నూతన సమీకృత కలెక్టరేట్‌ను కలెక్టర్ జి రవి పరిశీలించారు., త్వరలోనే సీఎం కేసీఆర్ నూతన %×ణూజ% ని ప్రారంభించే అవకాశం ఉన్న నేపథ్యంలో కలెక్టర్ భవన సముదాయాన్ని ఆయన నిశితంగా పరిశీలించారు. విశాలమైన ప్రాంగణంతో కూడిన కలెక్టరేట్ ఆవరణంతో పాటు కార్యాలయాల్లోని వివిధ విభాగాలను

పరిశీలించి సంబందిత అధి కారులకు కీలక సూచనలు చేశారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన దృష్ట్యా తుది పరిశీలన జరుపుతూ ప్రతి విభాగం, ప్రతి గదిని వినియోగంలోకి వ చ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రారంభోత్సవం జరిగిన రో జు నుంచే ఆయా శాఖల కార్యకలపాలన్ని న్యూ IDOC వేదికగానే జరుగుతాయని దీనిని దృష్టిలో పెట్టుకుని ఎలాంటి లో టుపాట్లు లేకుండా అన్ని వసతులు అందుబాటులోకి వచ్చేలా యుద్ధప్రాతిపదికన తుది దశ పనులను పూర్తిచేయించాలన్నారు. పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ లు మందా మకరంద్, బి ఎస్ లత, ఆర్డీఓ మాధురి, పలువురు జిల్లా అధికారులు ఉన్నారు.

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం బుగ్గారం మండల కేంద్రంలోని గడీ లో ఎల్.యమ్. కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమి వారు ప్రదర్శించిన సంఘం శరణం గచ్ఛామి నృత్య రూప నాటిక ప్రదర్శనను స్వయంగా పాల్గొని, అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి అంబేద్కర్ గారి జీవిత చరిత్ర నాటికను వీక్షించి, అనంతరం కళాకారులను ఎల్.యం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్ పర్సన్ కొప్పుల స్నేహాలత సన్మానించారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com